DEPT. OF INFORMATION & PUBLIC RELATIONS, ANDHRA PRADESH, HYDERABAD. NEWS RECORDS FILE COPY
200654

Regd. No H-654

4 పేజీలు: 7 నయాపైసలు

ఆంధ్రజనత

Andhra Janatha సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం Hyderabad.

సంపుటి 4 హైదరాబాద్, శుక్రవారం 12-9-1958 సంచిక 74

పన్ను ఎగవేతకోసం దొంగ లెక్కలు!

హైదరాబాద్, సెప్టెంబర్ 11

పన్నుల ఎగవేతలు లేకపోయిఉట్లయితే, అమ్మకం పన్నుల ద్వారా ప్రస్తుతం వచ్చేదానికన్న నాలుగింతలు ఆదాయం లభించగలదని ముఖ్యమంత్రి (శ్రీ) నీలం సంజీవరెడ్డి గారు నేడు విలేఖరుల గోష్ఠిలో అన్నారు. పన్నును ఎగగొట్టడానికి గాను కొంత మంది వర్తకులు రెండు రకాల లెక్కలను తయారు చేస్తున్నట్టు ప్రభుత్వానికి తెలియవచ్చినదని (శ్రీ) సంజీవరెడ్డి అన్నారు. పన్ను ఎగగొట్టడానికి ప్రయత్నించకుండా వర్తకులందరూ న్యాయంగా తాము చెల్లించవలసిన పన్ను చెల్లిస్తూ ఉంటే, లెక్కల తనిఖీ కోసం భారీ ఎత్తున సిబ్బంది ఏర్పాటు చేయవలసిన అవసరమే ఉండదని (శ్రీ) సంజీవరెడ్డి అన్నారు.

దమ్ము, దగ్గు, కడుపు నొప్పులకు

ఆస్పత్రి డా॥ పి. భీమారావు 4-5-55 హామ్మన్ గంజి వెనుక గోతిదగ్గర-సుల్తాన్ బజార్, హైదరాబాదు

(1) పాత ఉబ్బసము, దమ్ముదగ్గుల, దద, గుండెనొప్పుల;

(2) కడుపునొప్పుల, కడుపులో పుండ్లతోపాటు సమస్త శూలల పరిణామ శూలల 4 వారములలో ఉత్తమ సిద్ధౌషధ చికిత్సచే గ్యారంటీగా, పూర్తిగా, తిరిగి ఎప్పటికీ లేవకుండా కుదర్చబడును. జవాబులకు మీ అడ్రసుతో పోస్టు కవరు పంపండి.

(Khan & Sons)

స్నేహసంబంధాలను దృఢతరం చేసుకోటానికి కృతనిశ్చయం

సరిహద్దు వివాదాలలో పెక్కు వాటిపై భారత, పాకిస్తాన్ ప్రధానుల మధ్య అంగీకారం

సాలార్ జంగ్ మ్యూజియమ్‌ను కేంద్రం స్వాధీనం చేసుకునే యోచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11

సాలార్ జంగ్ మ్యూజియమ్‌ను స్వాధీన పరచుకొని దానిని జాతీయ మ్యూజియమ్‌గా అభివృద్ధి పరచాలన్న ప్రతిపాదన ఒకటి భారత ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని లోక్ సభలో వైజ్ఞానిక పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ శ్రీమతి సరోజినీ లక్ష్మీబాయికి తెలియజేశారు.

శ్రీ ఎస్. ఎ. రంగా అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ కబీర్ ఈ మ్యూజియమ్ భవనం నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 5 లక్షల రూపాయలు ఇవ్వటానికి అంగీకరించినదని తెలియజేశారు.

అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీ కబీర్ ప్రస్తుతం మ్యూజియమ్ ప్రవేశం రేట్లు అపరిమితంగా ఉన్నాయని తమకు తెలియదని, తమకు కొత్తగా ఏర్పడ్డ పరిస్థితి మొత్తం మ్యూజియమ్ చూడటానికి 50 పయాపైసలు తీసుకుంటూ ఉండవచ్చునని అన్నారు.

లక్నో మ్యూజియమ్‌కు రాష్ట్ర ప్రభుత్వం కానుక

హైదరాబాద్, సెప్టెంబర్ 11

లక్నోలోని మోతీలాల్ స్మారక జాతీయ మ్యూజియమ్‌కు రాష్ట్ర ప్రభుత్వం మన రాష్ట్రంలో చేతిపనుల ద్వారా తయారు చేయబడిన బొమ్మలు, ఆట వస్తువులు, ఇతర అలంకార వస్తువులు కానుకగా ఇవ్వటానికి నిర్ణయించినది.

మోతీలాల్ స్మారకపౌనైటీ అధ్యక్షుని విజ్ఞప్తిని పురస్కరించుకొని ఈ కానుక ఇవ్వబడుతున్నది. ఈ ఇండుకుగాను రాష్ట్ర ప్రభుత్వం 5000 రూపాయలు మంజూరు చేసినది.

1.75 లక్షల కొబ్బరి అభివృద్ధి పథకం మంజూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబర్ 11

రాష్ట్ర ప్రభుత్వం సుమారు 1.75 లక్షలు ఖర్చుయ్యే కొబ్బరి అభివృద్ధి పథకానొకదానిని మంజూరు చేసినది. ఈ పథకానికయ్యే ఖర్చులు ద్వితీయ పంచవర్ష ప్రణాళిక నిధులలో నుంచి తీసుకోబడతాయి.

ప్రస్తుతానికి ఈ పథకం 1959 సంవత్సరాంతం వరకు మాత్రమే మంజూరు చేయబడినదని ఒక పత్రికా ప్రకటన తెల్పుతున్నది.

జైలునుంచి ఇయోకా ప్రముఖుని పరారీ

వోలియాట్రియ, సెప్టెంబర్ 10

సైప్రస్‌లోని గ్రీకుల విప్లవ సంస్థ ఇయోకా ప్రముఖ నాయకుడు నేడిక్కడ జైలునుంచి పారిపోయారని అధికారికంగా ప్రకటించబడినది. ఖైదులో ఆయన జైలుశిక్ష అనుభవిస్తున్నాడట.

నెహ్రూ వారసుడు

మొరార్జీచే ఊహాగానాల ఖండన

వాషింగ్‌టన్, సెప్టెంబర్ 11

భారత రక్షణమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నిన్న రాత్రి ఇక్కడ ఒక రేడియో ఇంటర్‌వ్యూలో ప్రధాని నెహ్రూకు ఆయన వారసుడు కాగల అవకాశాలు కలవన్న వార్తలపై అభిప్రాయాన్ని వెలిబుచ్చు వలసినదిగా కోరగా ఆయన ఇలా అన్నారు;

"వ్యక్తిగతంగా నాకు పెద్ద ఆశలేమీ లేవు. మనకు లభించినవన్నిచేయాలన్నదే నా విశ్వాసం. ఇక వారసునిగురించి ఇలా ఊహాగానాలు చేయటం సరియైన పనికాదని నా అభిప్రాయం. ఈ దేశంలో కాని, మరే ఇతర దేశంలోకాని ఇలాంటి ఊహాగానాలు ఎవ్వరూ చేయటంలేదు.

అలాంటప్పుడు నాదేశాన్ని గురించి ఈ ఊహాగానాలెందుకో, అదీగాక మాదేశంలో ప్రధాని ఆయన సహచరులలో చాలా మంచికంటె మంచి శరీరారోగ్యంకల్గి ఉన్నారు. ఆయన మరణాన్తరం కూడా పరిస్థితి మా అందరి ఆశాంతక ఆయన అంతటి అమూల్యమైనవ్యక్తి అందుచేత ఆయన వారసుడు గురించిన ప్రశ్నే ఉద్భవించదు."

ముంద్రా వ్యవహారంలో అధికారుల ప్రవర్తన

మూడు, నాలుగు రోజుల్లో విచారణ సంఘం నివేదిక

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11

ముంద్రా వ్యవహారంలో కాంట్రాక్టుల అధికారుల ప్రవర్తన విషయమై విచారణ జరుపుతున్న వివియన్ బోస్ కమిటీ నివేదిక ఈ నెల మధ్యవాటికి ప్రభుత్వానికి అందగలదని అనుకుంటున్నామని ఆర్థికశాఖ ఉప మంత్రిణి శ్రీమతి జానకీదేవి నిన్న నేడు లోక్ సభలో అన్నారు.

ప్రభుత్వం నివేదికను పరిశీలించిన తర్వాత దానిని పార్లమెంటుకు సమర్పించటం జరుగుతుందని ఆమె అన్నారు.

శ్రీ కృష్ణమీనన్ న్యూయార్క్ ప్రయాణం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో పాల్గొనే భారత ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించటానికిగాను రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ న్యూయార్కు వెళ్ళటానికిగాను నేడు మధ్యాహ్నం ఇక్కడి నుంచి బొంబాయి బయల్దేరి వెళ్ళారు.

విమానాశ్రయంలో శ్రీ కృష్ణమీనన్‌కు వ్యాయమశాఖ మంత్రి శ్రీ అశోక్ సేన్, అమెరికా రాయబారి ఎల్. వర్ట్‌మంజర్, బ్రిటిష్ హైకమీషనర్ మాల్కోల్మ్ మెక్డోనాల్డ్, విదేశ వ్యవహారాల ప్రభావ కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. పిళ్ళై విదేశాంగ కార్యదర్శి శ్రీ ఎస్. దత్తా, కామన్వెల్త్ కార్యదర్శి శ్రీ ఎం. జె. దేశాయి ఎయిర్ మార్షల్ ముఖర్జీ, రియర్ అడ్మిరల్ ఆర్. డి. కటారీ, ఇతర రక్షణ శాఖ అధికారులు వీడ్కోలు నిచ్చారు.

మచిలీపట్టణంలో కారు దొంగతనం

సికిందరాబాద్ వర్క్‌షాపులో పోలీసుల స్వాధీనం

హైదరాబాద్, సెప్టెంబరు 11

మచిలీపట్టణంలో దొంగతనం చేసి, తీసుకు వచ్చినట్టు భావించబడుతున్న ఒక ఫోర్డు మోటారుకారును నగర పోలీసులు సికింద్రాబాద్‌లోని ఒకవర్క్‌షాపులో స్వాధీన పరచుకున్నారు. వర్క్‌షాపు యజమానిపై క్రిమినల్ ప్రాసీజర్ కోడ్ 505 సెక్షన్ ప్రకారం కేసు రిజిస్టర్ చేయబడినది.

స్పీకర్ అనుమతిస్తేనే సభలో విరామ తీర్మానాల ప్రస్తావన

లోక్‌సభలో శ్రీ అయ్యంగార్ రూలింగ్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11

ముందుగా తన అనుమతి పొందకుండా సభ్యులెవరూ సభలో విరామతీర్మానాన్ని ప్రవేశ పెట్టడానికి వీలులేదని లోక్‌సభ స్పీకర్ శ్రీ మావళంకర్ అనంత శయనం అయ్యంగార్ నేడు ఒక రూలింగ్ ఇచ్చారు.

నేడు ప్రశ్నోత్తరాలు ముగిసిన వెంటనే శ్రీ అతల్ బిహారీ వాజ్‌పాయ్ (జనసంఘం-ఉత్తర ప్రదేశ్) తన విరామ తీర్మానం పై మాట్లాడటానికి లేచి నిలబడినప్పుడు స్పీకర్ పై విధంగా రూలింగ్ ఇచ్చారు. విరామ తీర్మానానికి తాను అనుమతి ఇవ్వలేదని శ్రీ వాజ్‌పాయ్ కు ఇంతకు ముందే తెలియజేసానని శ్రీ అయ్యంగార్ అన్నారు. విరామ తీర్మానాలను ఆయన వెల్లడించలేదు

తన చేంబర్‌లో కలుసుకొని విరామ తీర్మానం యొక్క ప్రాముఖ్యాన్ని గూర్చి వివరించవచ్చునని శ్రీ అయ్యంగార్ శ్రీ వాజ్‌పాయ్‌తో అన్నారు. విరామ తీర్మానం అత్యవసర

(మిగతా 4వ పేజీలో)

నెహ్రూ, నూన్ చర్చలపట్ల ఢిల్లీవర్గాల సంతృప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

భారత-పాకిస్తాన్ సరిహద్దు వివాదాలపై పాకిస్తాన్ ప్రధాని శ్రీ ఫిరోజ్‌ఖాన్ నూన్‌తో ఇక్కడ రెండు రోజులు జరిపిన చర్చల ఫలితాన్ని ప్రధాని నెహ్రూ త్వరలోనే- బహుశా రేపే-లోక్‌సభకు నివేదిస్తారు.

ఈ చర్చలపైన ఉభయ ప్రధానులు ఈ రోజు మధ్యాహ్నం ఒక సంయుక్త ప్రకటన చేశారు.

క్లుప్తంగా చెప్పాలంటే ఏడు సరిహద్దు వివాదాలు-తూర్పు సరిహద్దువి రెండు, పశ్చిమ సరిహద్దువి ఐదు-ఇంకా పరిష్కారం కాలేదని తూర్పు ప్రాంతానికి చెందిన మిగతా వాటి గురించి ప్రధానుల మధ్య అంగీకారం కుదిరినదని సంయుక్త ప్రకటన తెల్పుతున్నది.

ప్రధానుల సమావేశం మూలంగా సరిహద్దు వివాదాలన్నీ త్వరలోనే పూర్తిగా పరిష్కారం కావటానికి మార్గమేర్పడినదని ఇక్కడి అధికారులు భావిస్తున్నారు.

"ఉభయ దేశాలమధ్య స్నేహ సహకార సంబంధాలను వృద్ధి పరచుకోవాలన్న తమ సమిష్టి ఆశయాన్ని సాధించటానికి" ప్రధానులు పరస్పరం సంప్రదింపులు కొనసాగిస్తూ ఉండాలన్న అభిప్రాయాన్ని ప్రకటించటం పూర్తి ఒప్పందం కుదిరేవరకు ఎక్కడి పరిస్థితులు అక్కడే ఉంచాలని, బలప్రయోగం కూడదని, వారు చేసిన విజ్ఞప్తి చాలా ముఖ్యమైన విషయాలని వీరు అభిప్రాయపడుతున్నారు.

రాడ్‌క్లిఫ్, బాగేలు ఇచ్చిన బాగ్లు అవార్డులలో నుంచి రెండు వివాదాలు మాత్రమే అపరిష్కృతంగా ఉన్నట్టు సంయుక్త ప్రకటనలో పేర్కొనబడటం పరిశీలక ముఖ్య విషయం. స్వతంత్ర న్యాయశాస్త్రవేత్త శ్రీ బాగే 1950లో సరిహద్దు వివాదాలపై బాగ్లు అవార్డులు ఇచ్చారు. ఈ బాగ్లు వివాదాలు ఆ అవార్డులలో చెప్పబడిన ప్రకారం పరిష్కారం చేసుకోవాలని ఆయన యూలింగ్ ఇచ్చినప్పటికీ, అవన్నీ అపరిష్కృతంగానే ఉండిపోయినవి, ఇప్పుడు సంయుక్త ప్రకటనలో రెండే అపరిష్కృతంగా ఉన్నాయని పేర్కొనబడిందిగనక తక్కిన రెండు ప్రధానుల చర్చలలో పరిష్కారం అయి ఉండాలి.

కామన్వెల్తు కార్యదర్శులు ప్రతిపాదనలు సమర్పించాలని నిర్ణయించబడిన కుసేన్ బాలా వివాదం సట్లజ్ కుడి ఒడ్డున 12 మైళ్ళ భారత భూభాగాన్ని రెండేళ్ళ క్రితం పాకిస్తాన్ ఆక్రమించి స్వాధీన పరచుకొన్నందువల్ల ఉద్భవించినది.

సరిహద్దు రేఖను త్వరితగతిని నిర్ణయించాలని కూడా ప్రధానులు అంగీకరించారు. పశ్చిమ పాకిస్తాన్ వైపున 1800 మైళ్ళు, తూర్పు పాకిస్తాన్ వైపున 1000 మైళ్ల ప్రాంతంలో సరిహద్దు రేఖ నిర్ణయించవలసి ఉన్నదని తెలుస్తున్నది.

దేశంలో ఆయుధాల ఉత్పత్తి

స్వయం సమృద్ధి ఇప్పట్లో సాధ్యం కాదట

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11

దేశంలో ప్రస్తుతం సాగుతున్న పారిశ్రామికాభివృద్ధి స్థాయినిబట్టి చూస్తే ఆయుధాల విషయంలో దేశం స్వయం సమృద్ధిని సాధించటం అచిరభవిష్యత్తులో సాధ్యంకాదని లోక్‌సభలో రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ ఈరోజున ఒక ప్రశ్నకు వాస్తవపూర్వకంగా సమాధానమిస్తూ తెలియజేశారు.

దేశంలోనే మనకు అవసరమైన ఆయుధాలన్నీ ఉత్పత్తి చేయటానికి కృషి జరుగుతున్నదని, దిగుమతులను వీలైనంత వరకు తగ్గించటానికి ప్రయత్నం జరుగుతున్నదని కూడా ఆయన అన్నారు.

ఢిల్లీ చర్చల అనంతరం సంయుక్త ప్రకటన

అపరిష్కృత సమస్యలపై కార్యదర్శుల పునఃపరిశీలన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11

"తూర్పు ప్రాంతంలోని భారత్-పాకిస్తాన్ సరిహద్దు వివాదాలలో పెక్కువాటిపై ఉభయ ప్రధానుల మధ్య ఒప్పందం కుదిరినదని రెండు రోజుల చర్చల అనంతరం విడుదల చేయబడిన నెహ్రూ-నూన్ సంయుక్త ప్రకటనలో తెల్పబడినది.

ఈ ఒప్పందం దృష్ట్యా ఇంతవరకు నిర్ణయించబడని సరిహద్దు రేఖను త్వరితగతిని నిర్ణయించటానికి, ఇతర అపరిష్కృత సమస్యలకు పరిష్కార మార్గాలు కనుగొనటానికి ప్రధానులు అంగీకరించారని ప్రకటన తెల్పుతున్నది.

ఉభయ దేశాలమధ్య స్నేహ, సహకార సంబంధాలను అభివృద్ధి పరచుకోవాలన్న తమ సమిష్టి ఆశయాన్ని సాధించటానికిగాను పరస్పరం సంప్రదింపులు కొనసాగిస్తూ ఉండటానికి ఉభయ ప్రధానులు అంగీకరించినట్టు కూడా ఆ ప్రకటన తెల్పుతున్నది.

ప్రధానుల సంయుక్త ప్రకటన పూర్తి పాఠం యీ విధంగా ఉన్నది.

భారత ప్రధానిఆహ్వానంపై పాకిస్తాన్ ప్రధాని 1958 సెప్టెంబర్ 9 నుంచి 11 వరకు న్యూఢిల్లీకి వెళ్ళారు. ఈ పర్యటన సందర్భంలో పాకిస్తాన్, భారత ప్రధానులు భారత-పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాలలో ఉద్రిక్తతను తొలగించి శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పే ఉద్దేశంతో వివిధ భారత పాకిస్తాన్ సరిహద్దు వివాదాలపై చర్చలు జరిపారు.

ఈ సరిహద్దు వివాదాల గురించి ప్రధానులు చాలా సేపు కలుసుకోకుండా, స్నేహపూర్వకమైన వాతావరణంలో చర్చలు జరిపారు. తూర్పు ప్రాంతంలోని పెక్కు సరిహద్దు వివాదాలపైవారి మధ్య ఒప్పందం కుదిరినది. పాకిస్తాన్‌లోని మాజీకూచ్ బీహార్ రాష్ట్ర ప్రాంతాలను భారతదేశానికి, భారత దేశంలోని పాన్ ప్రాంతాలను పాకిస్తాన్‌కు ఇచ్చివేయటానికి వారు అంగీకరించారు

కొన్ని సరిహద్దు వివాదాలు, తూర్పు ప్రాంతంలో రాడ్‌క్లిఫ్, బాగేఅవార్డులకు సంబంధించినవి రెండిటివైన, పశ్చిమ ప్రాంతంలో మరో ఐదింటివైన ఇంకా పరిశీలనలో జరపవలసి యున్నది.

ఈ ఒప్పందాన్ని అనుసరించి సరిహద్దు రేఖ నిర్ణయ కార్యక్రమాన్ని త్వరితగతిని కొనసాగించాలని తమతమ సర్వేసిబ్బందికి ఆదేశించటానికి, అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి కృషిచేయటానికి, ప్రధానులు అంగీకరించారు. హుసేన్ బాలా, సులేతివా వివాదాలగురించి పాకిస్తాన్ విదేశాంగ కార్యదర్శి, భారత శాసనశ్వేత్తు వ్యవహారాల కార్యదర్శి తమ ఇంజనీర్ల సలహాలు తీసుకున్న తరువాత ప్రధానులకు తమ ప్రతిపాదనలను సమర్పిస్తారు.

సరిహద్దు నిర్ణయం, వివాదాల పరిష్కారం ఫలితంగా ఉభయులు అంగీకరించిన తేదీలలో ప్రాంతాల మార్పిడి జరిగినప్పుడు, బదిలీ చేయబడిన ప్రాంతాలలో ఉన్న స్త్రీలు ఆ దేశం పౌరులుగా ఆ ప్రాంతాలలోనే ఉండిపోవాలని విజ్ఞప్తి చేయటానికికూడా ప్రధానులు అంగీకరించారు.

పరస్పరాంగీకారంలో సరిహద్దు నిర్ణయం, వివాదాల పరిష్కారం జరిగే లోగా ఏదేశంలో ఉన్న ప్రాంతాలు ఆదేశంలోనే ఉండాలని, సరిహద్దు ప్రాంతాలలో శాంతియుత వాతావరణం కాపాడబడాలని కూడా ప్రధానులు అంగీకరించారు. ఇందుకు సంబంధించి సరిహద్దుపైన ఉండే ఉభయ దేశాల స్థానిక అధికారులకు ఆదేశాలు పంపవలసి

ఉభయ దేశాల మధ్య స్నేహ సహకార సంబంధాలను అభివృద్ధిపరచుకోవాలన్న తమ సమిష్టి ఆశయాన్ని సాధించటానికి పరస్పరం సంప్రదింపులు కొనసాగిస్తూ ఉండటానికి ఉభయ ప్రధానులు అంగీకరించినట్టు కూడా ఆ ప్రకటన తెల్పుతున్నది.

శ్రీ నూన్ ప్రకటన

కరాచీ తిరిగి వెళ్ళిన తర్వాత శ్రీ నూన్ చేసిన ప్రకటనను న్యూఢిల్లీలోని పాకిస్తాన్ కమీషనర్ కార్యాలయం నేడు విడుదలచేసినది. ఈ ప్రకటనలో శ్రీ నూన్ తాను ఢిల్లీలో ఉన్నప్పుడు భారత ప్రభుత్వం చూపించిన సుహృద్భావానికి మర్యాదకు కృతజ్ఞత ప్రకటించారు.

తూర్పు ప్రాంతంలో సరిహద్దు రేఖ నిర్ణయం జరిగి ప్రాంతాల బదిలీ 1959 జనవరి 15 నాటికి జరగాలని ప్రధానులు అంగీకరించినట్టు తెలిపారు

పౌరులకు యూనియన్ ఉభయ దేశాలు చెరినగం వంచుకుంటాయట ఈ ప్రాంతం ఇప్పటి వరకు భారత దేశంలో ఉన్నది.

త్రిపుర రాష్ట్రంలో పాకిస్తాన్‌కు చెందిన తూర్పు బెంగాల్ రైల్వేకు అలైన్ ఉన్న ప్రాంతంపై అధికారం ఇవ్వటానికి కూడా భారతదేశం అంగీకరించినదని కూడా నూన్ ప్రకటనలో తెల్పారు.

మద్రాస్ కౌన్సిల్ అధ్యక్షుడుగా తిరిగి చెరియన్ ఎన్నిక

మద్రాస్, సెప్టెంబర్ 11

మద్రాసు ఎగువ సభ అధ్యక్షుడుగా డాక్టర్ వి.వి. చెరియన్ తిరిగి ఎన్నికైనారు.

అయితే, ఆయన సభ్యత్వం ముగిసినదిగనుక తిరిగి సభ్యుడుగా ఎన్నుకొనబడవలసి ఉన్నది. డాక్టర్ చెరియన్ పట్టభద్రుల నియోజక వర్గం నుంచి ఎన్నికైనారు, ఆయన తిరిగి ఎన్నుకొనబడిన తరువాత, సభాధ్యక్షుడు ఆయన అరు సంవత్సరాలపాటు పదవిలో ఉంటారు. అధ్యక్షుడుగా తిరిగి ఎన్నికైన వెంటనే సభా నాయకుడు శ్రీ వెంకట్రామన్ ప్రతిపక్ష నాయకులు శ్రీ మొదలియార్ గార్లు డాక్టర్ చెరియన్‌ను అభినందించారు;

అందాలు చిందేటి అపూర్వ విష్ణు విగ్రహం

దెందులూరులో స్తంభం కోసం గొయ్యి త్రవ్వగా బైటపడినదట

ఏలూరు, సెప్టెంబర్ 11

ఏలూరుకు 4 మైళ్ళ దూరంలో ఉన్న దెందులూరు గ్రామంలో విష్ణాలయం ఎదురుగుండా ఎలక్ట్రిక్ స్తంభంకోసంఒకగొయ్యి త్రవ్వుతూ ఉండగా, భూమిలో 6 అడుగుల క్రింద శంఖ చక్ర గదా పద్మ ధారి అయిన మహా విష్ణువు విగ్రహం ఒకటి బయట పడినది.

పంచ లోహాలతో తొక్కబడి ఎంతో మనోహరంగా ఉన్న ఈ విగ్రహం ఎత్తు 31 అంగుళాలు, పీఠంగుళాల వేదిక పై అది అమర్చబడినది. వేదిక రెండు భాగాలుగా ఉన్నది. వాటిలో అంగుళాల ఎత్తున దిమ్మ ఉన్న భాగంపైన మూడంగుళాల ఎత్తు, వాటిలో అంగుళాల వ్యాసం కల విశసిత పద్మం ఉన్నవి. విగ్రహం, వేదిక కూడా ఒకే ముక్కగా ఉన్నది వేదికతో కలిపి విగ్రహం ఎత్తు 28 అంగుళాలు శయ్యాకృతిలోఉన్నది.

వేదికచుట్టూ ప్రాచీన తెలుగు లిపిలో ఏదో చెక్కబడి ఉన్నది. అయితే, విగ్రహం తుప్పుపట్టి ఉండటం వల్ల వాత గుర్తుపట్టలేనివిధంగా ఉన్నది. ప్రజలు వచ్చి చూడటానికి వీలుగా, విగ్రహాన్ని ప్రస్తుతం పంచాయితీ ఆఫీసులో ఉంచారు.

దెందులూరు ఒకప్పుడు వేంగి సామ్రాజ్యంలో అగ్రహారంగా ఉన్న కారణాన ఈ ప్రాంతంలో త్రవ్వకాలు జరిగినట్లయితే, చారిత్రక విలువగల వస్తువులు మరెన్నో బైటపడవచ్చునని స్థానిక ప్రజలు విశ్వసిస్తున్నారు.

ఖాజీపేట, బల్లార్షాల మధ్య సరాసరి రైలు ప్రయాణాలు

తిరిగి నేటినుంచి ప్రారంభం

హైదరాబాద్, సెప్టెంబర్ 11

ఖాజీపేట, బల్లార్షాల మధ్య వరదల వల్ల దెబ్బ తిన్న రైలుగట్టు మరమ్మతులు పూర్తి అయినవి. రేపటి నుంచి గ్యాండ్ లైన్ ఎక్స్‌ప్రెస్, తదితర రెగ్యులర్ సరాసరి ప్రయాణాలు తిరిగి యథా ప్రకారంగా సాగగలవని రైల్వే అధికారులు నేడు ప్రకటించారు.

తాజావార్తలు

వాషింగ్‌టన్, సెప్టెంబర్ 11

అణ్వస్త్ర తరితుల విరమణ గురించి జెనీవాలో అక్టోబర్ 31 నాటి నుంచి అగ్రరాజ్యత్రయ సంభాషణలు ప్రారంభించటానికి సిద్ధంగా ఉన్నట్టు అమెరికా నేడు రష్యాకు తెలియజేసినది.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, సెప్టెంబర్ 11	
అరంభ ధర	35 41
ముగింపు ధర	35 37

విళంబినామ సంవత్సరం

శుక్రవారము, సెప్టెంబర్ 12, 1958
శ్రావణ బహుళ చతుర్దశి
చతుర్దశి రా॥ 8-14
మఖ రా॥ 7-48
వర్జ్యం ఉ॥ 8-17 మొ॥ 9 49 వ

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబర్లు
సంపాదక వర్గం 4808
మేనేజ్‌మెంట్ 4950

శుక్రవారం, సెప్టెంబరు 12, 1958

మంత్రివర్గం: సమిష్టి బాధ్యత

మన రాజ్యాంగం ప్రకారం, మంత్రివర్గం సమిష్టి బాధ్యతతో వ్యవహరించవలసి ఉంటుందన్న విషయం ఎల్లరకు విదితమే. వివిధ శాఖలకు సంబంధించిన విధానాలను రూపొందించ వలసిన బాధ్యత ప్రధానంగా ఆయా మంత్రులదే అయినప్పటికీ, వాటికి మొత్తం మంత్రివర్గం బాధ్యత వహిస్తుంది. మంత్రుల వ్యక్తిగత అభిప్రాయాలు ఏ విధంగా ఉన్నప్పటికీ, ప్రభుత్వ విధానాల విషయంలో మిత్రులందరూ ఒక మాట మీద నిలబడ వలసి ఉంటుంది. వివాదగ్రస్తమైన ప్రభుత్వ విధానాల విషయంలో కూడా మంత్రులు ఈ సూత్రాన్ని పాటించటం తప్పనిసరి. సర్వసాధారణంగా కేంద్ర, రాష్ట్ర మంత్రివర్గాలు ఈ సూత్రానికి అనుగుణ్యంగానే వ్యవహరిస్తూ ఉంటాయి. మంత్రులు వేరొక విధంగా వ్యవహరించినట్లయితే, ప్రజలలో మంత్రివర్గం యొక్క పలుకుబడి క్షీణించటం, ప్రభుత్వ విధానాలు దెబ్బతినటం జరుగవచ్చు. పైగా అతిముఖ్యమైన విధానాల పట్ల మంత్రులు బహిరంగంగా విభిన్నాభిప్రాయాలను వెల్లడించినట్లయితే, ప్రజలు తికమక పడటం, ప్రభుత్వానికి సైతం ఎంతో చికాకు కలగటం అనే అనర్థాలు కూడా సంభవిస్తాయి.

ఆంధ్రప్రదేశ్‌లో శ్రీ సంజీవరెడ్డి గారి మంత్రివర్గం అనేక విధాల ఆదర్శప్రాయంగా వ్యవహరిస్తున్నది కాని సమిష్టి బాధ్యత అనే సూత్రాన్ని పాటించటం విషయంలో మాత్రం విమర్శకు ఆస్కారం లేని విధంగా వ్యవహరించజాలక పోతున్నది. ఆహార ధరల విషయంలోనేమి, భూసంస్కరణల విషయంలోనేమి, సహకార వ్యవసాయ క్షేత్రాల విషయంలోనేమి, మంత్రివర్గం రూపొందించిన విధానాలకు మంత్రులు యావన్మందీ కట్టుబడి ఉండటం జరగటం లేదు. వ్యవసాయ శాఖామంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు వ్యవసాయానికి సంబంధించిన ముఖ్యమైన ప్రభుత్వ విధానాలను బహిరంగంగా వ్యతిరేకిస్తూ ప్రసంగాలు సాగిస్తున్నారు. భూసంస్కరణల విషయంలో శ్రీ తిమ్మారెడ్డిగారు వెలిబుచ్చిన అభిప్రాయాలను విరోధులు తన దృష్టికి తేగా, ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు మంత్రివర్గ నిర్ణయాలకు మంత్రులందరూ కట్టుబడి ఉండాలని కచ్చితంగా ప్రకటించారు. కాని మొన్న బదుర్కా కళాశాలలో ప్లానింగ్ మంత్రి శ్రీ వి. బి. రాజుగారు, వ్యవసాయ శాఖామంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు సహకార వ్యవసాయ క్షేత్రాల విషయమై విభిన్నాభిప్రాయాలను వెలిబుచ్చటాన్ని బట్టి చూస్తే, ఈ విషయమై ప్రభుత్వానికి ఒక కచ్చితమైన విధానం లేదని, ఒకవేళ ప్రభుత్వం ఒక నిర్ణయాన్ని గైకొన్నప్పటికీ మంత్రులిద్దరిలో ఎవరో ఒకరు దానిని బహిరంగంగా వ్యతిరేకించారని అనుకోవలసి వస్తున్నది. శ్రీ సంజీవరెడ్డి మంత్రివర్గం ఇంతవరకు వ్యక్తపరచిన దృక్పథాన్ని, అది అనుసరిస్తూ వచ్చిన విధానాల ధోరణిని బట్టి చూస్తే, సహకార వ్యవసాయ క్షేత్రాల విషయమై ప్లానింగ్ మంత్రి శ్రీ వి. బి. రాజుగారు వెలిబుచ్చిన అభిప్రాయాలే ప్రభుత్వ విధానానికి అనుగుణ్యంగా ఉన్నవని భావించటం అసమంజసం కానేరదు. శ్రీ తిమ్మారెడ్డి గారికి కొన్ని విధానం నచ్చకపోవచ్చు. వారి అభిప్రాయాల యొక్క మంచి చెడ్డలను గురించి మేమిక్కడ చర్చించదలచుకోలేదు. మంత్రులు తమ అభిప్రాయాలను అణచివేసుకోవాలని కూడా మేమనటం లేదు. కాని, ప్రభుత్వ విధానాల గురించి ప్రస్తావన వచ్చినప్పుడు, మంత్రులు కొంత నిగ్రహాన్ని ప్రదర్శించటం, ఔచిత్యాన్ని పాటించటం అవసరం. పార్టీలోను, మంత్రివర్గ సమావేశాలలోను మంత్రులు యథేచ్ఛగా తమ అభిప్రాయాలను వెల్లడించి, ఇతరులను ఒప్పించటానికి ప్రయత్నించవచ్చు. కాని బయటకు వచ్చినప్పుడు మాత్రం, మంత్రి తాను ప్రభుత్వ ప్రతినిధివని, ప్రభుత్వ విధానాలకు తాను కూడా బాధ్యుడనని గమనించి, తదనుగుణ్యంగా వ్యవహరించవలసి ఉంటుంది. ఏది ఏమైనప్పటికీ, ముఖ్యమైన ప్రభుత్వ విధానాలపై బహిరంగంగా మంత్రులు పరస్పర విరుద్ధమైన అభిప్రాయాలను వెల్లడించటం శ్రేయస్కరం కాదు.

—

స్వతంత్ర భారతంలో ప్రజల బాధ్యతలు

ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డి ఉద్బోధ

హైదరాబాద్, సెప్టెంబర్ 11

స్వతంత్ర భారతంలో తమ పైబడిన బాధ్యతలను ప్రజలు గ్రహించి దేశాభ్యుదయానికి కృషి చేయాలని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు ఈ రోజున ఇక్కడ ఉద్బోధించారు. విదేశీయుల పరిపాలనలో, ఆనాటి ప్రభుత్వం కేవలము శాంతి భద్రతలను నెలకొల్పడంతో సంతృప్తి పడిఉండగా ఇప్పుడు దేశాన్ని పునర్నిర్మించి, పూర్వ ఘనతను దానికి తేకూర్చే కర్తవ్యం మనపై బడినదని ముఖ్యమంత్రి అన్నారు.

నిజాం కాలేజీ, ఈవినింగ్ కాలేజీ విద్యార్థియూనియన్లు ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ ఇలా అన్నారు: "స్వాతంత్ర్యం వల్ల మనకు సక్రమించిన విధులను నిర్వర్తించడానికి మనం సిద్ధంకావాలి. స్వాతంత్ర్యం చేకూరవలసిన తరువాత ఈ దేశపు ప్రజలు అనేక కష్టాలు ఉన్నప్పటికీ భారతదేశం అభివృద్ధి పథంలో చాలా ముందుకు వెళ్ళింది. విద్య, వైద్య సహాయం విషయంలో ప్రణాళిక లక్ష్యాలను అందుకునే కర్తవ్యం మనపై ఉన్నది. ప్రభుత్వోద్యోగులు ఈవినింగ్ కాలేజీలో చేరి తమ జీతాలను పెంచుకోడానికి పట్టుదలగా చదువు తున్నందుకు ఎంతైనా సంతోషిస్తున్నాను. అధికారులలో పెద్దాపిన్నా అనే వ్యత్యాసం లేదు. అందరూ దేశసేవ చేసేవారే. ప్రస్తుత పరిస్థితులకు మనం సరిపెట్టుకొని పురోగమించడం నేర్చుకోవాలి. నిరాడంబర జీవితము, సేవానిరతి దేశభక్తి మనం అలవరచుకోవాలి. విద్యార్థుల కృషి జయప్రదం కావాలని వాంఛిస్తున్నాను" అని ముఖ్య మంత్రి అన్నారు.

సాయ శాఖామంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు సహకార వ్యవసాయ క్షేత్రాల విషయమై విభిన్నాభిప్రాయాలను వెలిబుచ్చటాన్ని బట్టి చూస్తే, ఈ విషయమై ప్రభుత్వానికి ఒక కచ్చితమైన విధానం లేదని, ఒకవేళ ప్రభుత్వం ఒక నిర్ణయాన్ని గైకొన్నప్పటికీ మంత్రులిద్దరిలో ఎవరో ఒకరు దానిని బహిరంగంగా వ్యతిరేకించారని అనుకోవలసి వస్తున్నది. శ్రీ సంజీవరెడ్డి మంత్రివర్గం ఇంతవరకు వ్యక్తపరచిన దృక్పథాన్ని, అది అనుసరిస్తూ వచ్చిన విధానాల ధోరణిని బట్టి చూస్తే, సహకార వ్యవసాయ క్షేత్రాల విషయమై ప్లానింగ్ మంత్రి శ్రీ వి. బి. రాజుగారు వెలిబుచ్చిన అభిప్రాయాలే ప్రభుత్వ విధానానికి అనుగుణ్యంగా ఉన్నవని భావించటం అసమంజసం కానేరదు. శ్రీ తిమ్మారెడ్డి గారికి కొన్ని విధానం నచ్చకపోవచ్చు. వారి అభిప్రాయాల యొక్క మంచి చెడ్డలను గురించి మేమిక్కడ చర్చించదలచుకోలేదు. మంత్రులు తమ అభిప్రాయాలను అణచివేసుకోవాలని కూడా మేమనటం లేదు. కాని, ప్రభుత్వ విధానాల గురించి ప్రస్తావన వచ్చినప్పుడు, మంత్రులు కొంత నిగ్రహాన్ని ప్రదర్శించటం, ఔచిత్యాన్ని పాటించటం అవసరం. పార్టీలోను, మంత్రివర్గ సమావేశాలలోను మంత్రులు యథేచ్ఛగా తమ అభిప్రాయాలను వెల్లడించి, ఇతరులను ఒప్పించటానికి ప్రయత్నించవచ్చు. కాని బయటకు వచ్చినప్పుడు మాత్రం, మంత్రి తాను ప్రభుత్వ ప్రతినిధివని, ప్రభుత్వ విధానాలకు తాను కూడా బాధ్యుడనని గమనించి, తదనుగుణ్యంగా వ్యవహరించవలసి ఉంటుంది. ఏది ఏమైనప్పటికీ, ముఖ్యమైన ప్రభుత్వ విధానాలపై బహిరంగంగా మంత్రులు పరస్పర విరుద్ధమైన అభిప్రాయాలను వెల్లడించటం శ్రేయస్కరం కాదు.

—

కేరళ ఓటర్ల జాబితాలలో అవకతవకలు

ఎన్నికల కమిషనర్ ప్రకటన

త్రివేండ్రం, సెప్టెంబర్ 10

కేరళ రాష్ట్ర ఓటర్ల జాబితాలు రూపొందించ బడటంలో "ఏక్కడో ఏదో లోపం" కలదని కేంద్ర ప్రభుత్వ ప్రధాన ఎన్నికల కమిషనర్ శ్రీ కె. వి. కె. సుందరం నేడిక్కడ వెల్లడించారు.

ఓటర్ల జాబితాలలో సాధ్యమైనంత వరకు సవరించి తప్పులు లేకుండా చేయాలని తాను ప్రయత్నిస్తున్నట్టు కూడా ఆయన వెల్లడించారు.

1956వ సంవత్సరం నాటి జాబితాలలో ఓటర్లకన్న 1959వ సంవత్సరం ఓటర్ల జాబితాలో, పగటున నూటికి పదిమంది హెచ్చారని ఆయన అన్నారు.

ఇలా ఓటర్ల సంఖ్య, హెచ్చుట ఆశ్చర్యకరంగానే ఉన్నదని ఆయన అన్నారు. ఓటర్ల జాబితాలో పేర్లను నమోదుచేసుకొనవలసిందిగా వచ్చిన దరఖాస్తుల సంఖ్యకు లెక్క లేదనీ, ఉదాహరణకు ఒక నియోజక వర్గంలో 11 వేల మంది ఓటర్లుగా చేరటానికి దరఖాస్తులు పెట్టుకొన్నారనీ ఆయన వెల్లడించారు.

ఓటర్లుగా చేరదలచినవారి సంఖ్య అసంఖ్యాకంగా పెరిగినట్టు అన్నిరాజకీయ పక్షాల ప్రతినిధులు అంగీకరించారని ఆయన వెల్లడించారు.

ముఖ్యమంత్రి శ్రీ సంబూద్రిపాద్, ఎన్నికలు వ్యాయశాఖల మంత్రిగార్లు కూడా ఈ విషయాన్ని అంగీకరించారట.

ఓటర్ల సంఖ్య ఇంత విపరీతంగా పెరగడం ఒక కేరళ రాష్ట్రంలోనే సంభవించినదనీ, దేశంలోని మరే ఇతర రాష్ట్రంలో ఇంతగా ఓటర్ల సంఖ్య పెరగలేదనీ శ్రీ సుందరం అన్నారు.

ఇలా ఓటర్లుగా పేర్ల నమోదు చేయించుకొనదలచిన అభ్యర్థుల సంఖ్య పెరగటానికి ఆయన రెండు కారణాలను వివరించారు. మొదటది, 18,19, 20 సంత్సరాల యువకులు దరఖాస్తులు చేసి ఉండవచ్చు. రెండవది ఒకే ఓటరు ఒకే నియోజక వర్గంలో రెండుమూడు చోట్ల పేర్లు ఇవ్వడంగాని, లేక ఒకటికి మించిన నియోజక వర్గాలలో పేర్లను నమోదు చేయించడం గాని జరిగి ఉండవచ్చు.

పెక్కు నియోజకవర్గాలలో ఒకే వ్యక్తి ఓటరుగా పేరు నమోదు చేసుకొన్న సందర్భాలు చాలా ఉన్నట్టు వార్తలు వచ్చినవనీ, ఈ వార్తలు ఎంతమట్టుకు నిజమో తానింకా తెలుసుకొన లేదనీ, ఈ సందర్భంలో ఖాలాపడి నియోజక వర్గాన్ని సందర్శించి కొన్ని పరిశీలనలు చేసి నిజానిజాలను తెలుసుకొనదలిచానని కూడా ఆయన వెల్లడించారు.

నియోజక వర్గాలలో ఇళ్ళిల్లూ తిరిగి పరిశోధనలు జరపించాలని తన సహకులు సూచించారనీ, అయితే దీని వల్ల ఎంతో కాలం, ధనం వృథా కావటం జరుగుతుందని తాను అంగీకరించలేదనీ ఆయన అన్నారు.

వారుల వారీగా, గ్రామాల పెద్దలతో కొన్ని కమిటీలను ఏర్పాటు చేయదలిచామనీ, ఓటర్ల దరఖాస్తులపై అభ్యంతరాలను, కొత్త దరఖాస్తుల పరిశీలనలను కమిటీ పరిశీలించి సిఫారసు చేయగలదనీ ఆయన వెల్లడించారు. కమిటీ ప్రతినిధులలో అభిప్రాయ భేదాలు వచ్చినపుడు, ఎలక్టరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ స్వయంగా నిర్ణయం గైకొనగలరని కూడా శ్రీ సుందరం వెల్లడించారు.

—

నిర్మాణ కార్యక్రమం ద్వారా సాంఘిక సేవ

కాంగ్రెస్ కార్యకర్తలకు శ్రీ మాధవన్‌నాయర్ ఉద్బోధ

హైదరాబాద్, సెప్టెంబర్ 10

ప్రజల ఆదరాభిమానాలను కోల్పోయిన కాంగ్రెసు తిరిగి ప్రజల ఆదరాభిమానాలను చూరగొనాలంటే నిర్మాణ కార్యక్రమం ద్వారా సాంఘిక సేవ చేయడం అత్యవసరమని ఏ. ఐ. సి. సి. నిర్మాణ కార్యక్రమ శాఖ అధిపతి శ్రీ కే. పి. మాధవన్‌నాయర్ గారు ఈ రోజున ఇక్కడ ఉద్బోధించారు.

శ్రీ నాయర్ అఖిల భారతీయ కాంగ్రెస్ రచనాత్మక కార్యా సమితి హైదరాబాద్ శాఖ యాజమాన్యాన జరిగిన సభలో సాంఘిక కార్యకర్తలను ఉద్బోధిస్తూ నిర్మాణ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు శ్రద్ధాసక్తులు చూపక పోవడం వల్లనే ప్రజలనుండి వారు దూరమై పోయారనీ, గత సామాన్యఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులు ఓడిపోవడానికి ఇదే కారణమనీ అన్నారు. ఈ పరిస్థితిని ఇలాగే ఉండనివ్వకూడదు. కాంగ్రెసు గురుతర మైన కర్తవ్యాన్ని నిర్వర్తించ వలసి ఉన్నది, జాతీయ పక్షంగా అది ఉంచాల్సిన అవశ్యకత ఎంతైనా ఉన్నది. ఎన్నికలలో పోటీ చేయడమూ, మంత్రివర్గాలను ఏర్పరచడమూమాత్రమే దాని కర్తవ్యం కాదు. ఇంతకంటే ముఖ్యమైన పనిని కాంగ్రెస్ నిర్వర్తించవలసి ఉన్నది. సామాన్య ప్రజల ఆర్థిక సాంఘికాభివృద్ధికి కాంగ్రెసు దోహదంకావ్వవలసిఉన్నది. త్రికరణశుద్ధిగా శ్రద్ధగాపని చేసే కార్యకర్తకు సేవ చేసే అవకాశం ఎంతైనా ఉన్నది. వివిధ రకాల సహకార సంఘాలస్థాపనలో ఆతడుసహాయపడవచ్చు. వయోజనులకు పాఠశాలలు స్థాపించడంలోనూ, అస్పృశ్యతా నిర్మూలనలోనూ, ఆతడు ఎంతైనా సహాయం చేయవచ్చు. కాంగ్రెసు లక్ష్యాలు సిద్ధించడానికి ఈ ముఖ్య సమస్యలు పరిష్కారం చాలావరకు సాధన భూతమవుతుంది అని శ్రీ నాయర్ ఉద్బోధించారు.

తరువాత నిర్మాణ కార్యక్రమాలను అమలు పరచడంలో ఉత్పన్నమవుతున్న సమస్యల విషయమై చర్చా గోష్ఠి జరిగింది.

శ్రీ వాసుదేవ నాయక్ శ్రీ మాధవన్ నాయర్‌కు స్వాగతం చెప్పారు.

—

కట్టెలమండి యువజన సంఘం

హైదరాబాద్, సెప్టెంబరు 10

యువజనసంఘ సర్వసభ్యసమావేశం కట్టెలమండిలోని భక్తరంగ్ వ్యాయామశాలలో సెప్టెంబరు 8 వ తేదీ సాయంత్రం 7-30కు జరిగింది. శ్రీ పెంటయ్యగారు అధ్యక్షత వహించారు.

వార్షిక మునిసిపల్ కౌన్సిలరు శ్రీ ప్రకాశ్ సంగ్రాంగారు యువజన సంఘాన్ని ప్రారంభిస్తూ ప్రజలు సంఘానికి తోడ్పడి దేశానికి అభివృద్ధి చేకూర్చాలని ఉద్బోధించారు. సాంఘిక సంక్షేమానికి తీవ్రంగా కృషిచేయాలని సంఘ కార్యకర్తలకు సలహాయిచ్చారు. సంఘ సభ్యత్వానికి నిబంధనలు తయారు చేయాలని కోరారు.

అధ్యక్షుని వందన సమర్పణతో సభ సమాప్తమైంది.

—

ఖాదీకి ప్రోత్సాహం

హైదరాబాద్, సెప్టెంబర్ 10

ప్రజాశిక్షా కార్యక్రమాలకు చెందిన ఎక్స్‌టెన్షన్ సిబ్బందికి ఖాదీ ధరించ వలసిందిగా సలహా ఇవ్వాలని, దీనివల్ల ప్రజలను ఖాదీ విషయంలో సుముఖులుగా చేసి అంబర్ చరఖా వాడకానికి తయారుచేయుటకు అవకాశం కల్పుతుందనీ భావించి తగువిధంగా ప్రభుత్వం యీవిషయంలో ఉత్తర్వు చేసింది.

వరంగల్లులో థియేటర్ సెంటర్‌కు ప్రారంభోత్సవం

వరంగల్లు, సెప్టెంబర్ 8

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గపు సమావేశాలకు ముందు నిన్న ఉదయం ప్రాథమిక ఆకారపు నర్సింగం గారి దేవాలయంలో జరిగిన వరంగల్ జిల్లా మండల కాంగ్రెస్ కన్వెన్షన్‌లో శ్రీయుతులు కళా వెంకటరావు, నీలం సంజీవరెడ్డి, పిడతల రంగారెడ్డి గార్లు ప్రసంగించారు.

మధ్యాహ్నం 12-30 గంటలకు శ్రీ పిడతల రంగారెడ్డి గారు థియేటర్ సెంటరును ప్రారంభించారు. ఈ సందర్భంలో మాట్లాడుతూ శ్రీ సంజీవరెడ్డి ఇలా అన్నారు: "కళను రాజులు పోషించేవారు. ఈ వాడు రాజులు లేరు రాజ్యాలు అసలే లేవు. ప్రజల పరమయింది రాజ్యాంగం. అందుకని కళలను గాయకులను, కవులను పోషించ వలసిన బాధ్యత ప్రజాప్రభుత్వంపై ఉన్నది. అందుకే ఎకాడమీలను స్థాపించి, కళలను ఉద్ధరించటానికి పూనుకొంటున్నది ప్రజలు. ప్రభుత్వంపన్నీ హితంగావుంటూ వీట ఈ కృషికి దోహదం చెయ్యాలి."

తమిళ, కన్నడ నాటకాల కంటె ముందే 1880 వ సంవత్సరంలో తెలుగులో నాటకాలకు నాంది పర్వదిందని శ్రీ కె. అప్పారావుగారు మాట్లాడుతూ అన్నారు. సంస్కృతంలో ఉన్న నాటకాలను అంధీకరించి ప్రదర్శనములకు అనుకూలమయ్యేటట్లు చూడాలి. సినీమా రంగం వచ్చి, నాటకాల స్థితి దిగజారి పోయింది. ద్వితీయ ప్రపంచ సంగ్రామానికి ముందున్న పురోగతి నేడు లేదు. నేడు ఆంధ్రప్రదేశ్‌నందు వీటి అభివృద్ధికి ప్రభుత్వంవారు ఎకాడమిని స్థాపించారు. అందరం సమైక్యకృషి ద్వారా వీటి ఉద్ధరణకు పాటుపడాలని శ్రీ అప్పారావు అన్నారు.

హైదరాబాదు థియేటర్ సెంటరు కార్యదర్శి శ్రీ ఎ. ఆర్. కృష్ణగారు మాట్లాడుతూ నాటక కళకున్న శక్తి మరే కళకు లేదని, అయితే ఈనాడు ఈ కళ కాంట్రాక్టుల పద్ధతులపై వలామడి పోతున్నదని, దీని పునరుద్ధరణకుగాను ఈ థియేటర్ సెంటరులను స్థాపించ వలసి వచ్చిందని, తెలంగాణా మొత్తానికి హైదరాబాదు శాఖ, వరంగల్ తోవలోగా వుంటుందని వివరించారు.

యం. రామస్వామిగారు ధన్యవాదాలర్పించారు.

o o o

గాంధీ మెమోరియల్ వైద్యశాలలో మెడికల్ కళాశాల కమిటీ సమావేశం జరిగింది, కార్యదర్శి శ్రీయుతి రాజారావు ఇంతవరకు జరిగిన కార్యక్రమాలను వివరించారు. ఆ తర్వాత టి. హయగ్రీవాచారి (ఎం, ఎల్, ఏ)గారు మాట్లాడుతు ప్రభుత్వాధినేతలు గనుక సహకరిస్తే ఈ కళాశాలకు కావలసిన విరాళం లభ్యం కాగలదని, దేవాదాయ సంబంధమైన నిధులుండి కొంత డబ్బును, సింగారెడ్డి లొగ్గుగనులు, సిర్‌సిల్కు ఫ్యాక్టరీ, ఆజంజాహి మిల్లులనుండి కూడా విరాళాలిప్పిస్తే కళాశాల సమస్య అవలీలగా తేలిపోతుందన్నారు

ఆపైన ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు మాట్లాడుతు ఆచారిగారి అభిప్రాయాలు సరైనవని, అందుకు తాము సహకరిస్తామని, అయితే ఈ కళాశాల కమిటీలో మార్పులు తేవటం అవసరమని తాము భావిస్తున్నట్లు తెల్పారట.

o o o

వరంగల్ కోటలోని మాధ్యమిక పాఠశాల యందలి కొత్త కట్టడాలను ప్రారంభిస్తూ శ్రీ వి రంగారెడ్డి ఇలా అన్నారు: "ప్రజలు ప్రభుత్వంతో సహకరిస్తే దేశం అభివృద్ధి చెందుతుందనీట ప్రజలు శ్రమదానమే శాకుండా ఆర్థికంగా కూడా సహాయపడి నిర్మించుకున్న ఈ పాఠశాల భవనం మార్గదర్శకం ఇందుకు మిమ్మల్ని అభినందిస్తున్నాను".

కళా వెంకటరావు గారు మాట్లాడుతూ, ప్రజలు గట్టిగా పూనుకొని నిర్మాణ రంగంలోకి ఒక్కడుగు వేస్తే ప్రభుత్వం రెండడుగులు వేసి పూర్తి సహకారాన్నిస్తుంది. ప్రజల పరమైన ఈ ప్రభుత్వానికి మూలనిధి ప్రజలే డాక్టర్. టి. యస్. మూర్తిగారు ధన్యవాదాలర్పించారు.

—

ఓఖా రేవు సమీపంగా పనామా నౌకకు ప్రమాదం

బొంబాయి, సెప్టెంబరు 10

పనామా నౌక "థియోడోర్" పశ్చిమ తీరరేవు ఓఖాకు పది మైళ్ళ దూరంలో రెండుగా విరిగిపోయినదని ఇక్కడ నౌక ఏజంట్లకు చేరిన సమాచారం వల్ల తెస్తున్నది.

నౌక కెప్టెన్‌తో సహా ఇంకా ఎనిమిది మంది పనివారు నౌకపై నే ఉన్నారనీ, మిగతా 24 మంది పనివారు ఓఖా చేరుకొన్నారనీ తెలుస్తున్నది.

సంక్షిప్తవార్తలు

వాషింగ్టన్, సెప్టెంబర్ 10

లెబనాన్‌లోని అమెరికన్ మెరైన్ దళాలలో వచ్చే వారం మరొక దళం ఉపసంహరించబడగలదని నేటిరాత్రి ఇక్కడ అధికారికంగా ప్రకటించబడినది.

o o o

భోపాల్, సెప్టెంబర్ 10

మధ్యప్రదేశ్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యులు, రాష్ట్ర శాసన సభ్యులు, ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు వచ్చేనెల రెండవ తేదీ నుండి రాష్ట్రంలో పాదయాత్ర సాగించాలని ప్రదేశ్ కాంగ్రెస్ నేడు నిశ్చయించినది

o o o

ఆక్రా, సెప్టెంబర్ 10

ఆహార పరిస్థితిని పురస్కరించుకొని మంత్రివర్గంపై ప్రతిపాదించబడిన అవిశ్వాస తీర్మానాన్ని చర్చించటానికి నేడు ఉత్తర ప్రదేశ్ ఎగువసభ విరాళరించినది.

o o o

న్యూయార్క్, సెప్టెంబర్ 10

భారత ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు వాషింగ్టన్ నుండి ఇక్కడకు వచ్చారు.

o o o

డోవర్, (ఇంగ్లండ్) సెప్టెంబర్ 10

ఇంగ్లండునుంచి ఫ్రాన్సుకు సముద్రాన్ని ఈది వెళ్ళబూనిన, కలకత్తా న్యాయవాది మెహర్ సేన్ ఫ్రెంచిఒడ్డు ఇక రెండు మైళ్ళ దూరం మాత్రమే ఉన్నదనగా, వాతావరణం సరిగా లేని కారణాన తన ప్రయత్నం విరమించుకున్నాడు.

o o o

ఐక్యరాజ్యసమితి (న్యూయార్క్) సెప్టెంబర్ 10

వచ్చే జనరల్ అసెంబ్లీ సమావేశం అధ్యక్ష పదవికి, సుడాన్ విదేశాంగ మంత్రి అభ్యర్థిగా సుడాన్ ప్రతినిధి వర్గం నేడు సూత్రప్రాయంగా ప్రతిపాదన చేసినది.

శ్రీ డి. రఘుకుల్ ప్రసాద్

హైదరాబాద్, సెప్టెంబర్ 10

ఉన్నత విద్యను అభ్యసించడానికి ఇంగ్లండ్ వెళ్ళిన శ్రీ డి. రఘుకుల్ ప్రసాద్ పట్టణ నిర్మాణ విధానంలో డిప్లొమా పుచ్చుకొని సెప్టెంబర్ 9వ తేదీన బొంబాయి వచ్చారు. సెప్టెంబర్ 11వ తేదీ సాయంత్రం రైలులో వీరు హైదరాబాద్ వస్తున్నారు. ఈయన సింగరేణి బొగ్గు గనుల కార్మికుల కార్యదర్శి శ్రీ ద్వారక ప్రసాద్ కుమారుడు.

ఉన్నత విద్యకు గాను ఇంగ్లండు వెళ్ళిన శ్రీమతి అనసూయా దేవి కూడా విద్యాబోధనలో డిప్లొమా పుచ్చుకొని తిరిగి వచ్చింది. ఆమె కూడా ఆ రైలులోనే వస్తున్నది. ఈమె రాయ్ నారాయణ ప్రసాద్ కుమార్తె

o o o

ఢాకా, సెప్టెంబర్ 10

పాకిస్తాన్ కేంద్రమంత్రి మండలిలో అవామీలీగ్ సభ్యత్వం స్వీకరించే విషయమై త్వరలో పార్టీ సమావేశం చర్చించగలదని లీగ్ అధ్యక్షుడు శ్రీ హెచ్. ఎస్. సుహ్రావర్దీ నేడిక్కడ వెల్లడించారు

o o o

గయ, సెప్టెంబర్ 10

గయ జిల్లా సైయా గ్రామంలోని ఒక పరిశ్రమలో పనిచేస్తున్న కర్షక కుటుంబ సభ్యులు నలుగురు విద్యుత్ తీగ ప్రమాదవల్ల మరణించారు.

o o o

కలకత్తా, సెప్టెంబర్ 10

కలకత్తా కళాశాలవిద్యార్థులజీతాలు హెచ్చింపును తొలగించాలని రాజభవన్ మొదట గేటువద్ద తిష్ఠవేసి అందోళన చేస్తున్న 180 మంది విద్యార్థులను, పేటరాతి పొడుపోయిన తరువాత, పోలీసులు అరెస్టు చేశారు.

o o

న్యూయార్క్, సెప్టెంబర్ 11

భారత ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ గారికి సింధియాస్టీమ్ నావిగేషన్ కంపెనీ నిన్న సాయంత్రం "వాల్‌డార్ఫ్-ఆస్టోరియా" హోటల్‌లో విందుచేసింది.

క్విమోయ్ దీవికి సామగ్రి చేరనేత

వాతావరణం సరిగా లేనందున కోమింటాంగ్ నౌకల కార్యక్రమం నిలుపుదల

తైపే, సెప్టెంబర్ 10

అమెరికా సప్తమ దళ సహాయంతో క్విమోయ్ దీవిని సమీపించి ఆయుధాలకొరకు చేర వేస్తున్న నౌకలు, వాతావరణం సరిగా లేని కారణంగా తాత్కాలికంగా తమ కార్యక్రమాన్ని నిలిపివేశామని కోమింటాంగ్ ప్రతినిధి ఒకరు నేడిక్కడ వెల్లడించారు.

క్విమోయ్‌కి సమీపంగా సముద్రం కల్లోలంగా ఉన్న కారణాన నౌకలు లంగరు వేయటానికి వీలులేని స్థితి ఏర్పడినదని ఆయన అన్నారు

క్విమోయ్ వెళ్ళిన కోమింటాంగ్ నౌకలకు అమెరికా సప్తమ దళ నౌకలు గత ఆదివారం నాడు కావలా వెళ్ళినవి

ఐస్‌లాండ్ సముద్ర జల సరిహద్దు సమస్య

సమితి సమావేశంలో ప్రతిపాదించబడగలదట

రేక్‌జావిక్, సెప్టెంబర్ 10

తీర సమీప సముద్ర జల సరిహద్దు సమస్యను ఐస్‌లాండ్ ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో ప్రతిపాదించగలదని విదేశాంగ శాఖ ప్రకటించినది.

—

బ్యూనస్ ఐరిస్, సెప్టెంబర్ 10

అర్జెంటైనా పర్వతాల నేడు, పోస్టల్ ఉద్యోగుల సమ్మె ఫలితంగా తపాలాలు సౌకర్యాలు స్తంభించినవని విదేశాలకు వెళ్లే తంతి, తపాలాలు మాత్రం కొనసాగుతున్నవి.

"కేరళ పరిస్థితి నానాటికీ దిగజారుతున్నది"

ప్రదేశ్ కాంగ్రెస్, అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీల సంయుక్త తీర్మానం

ఎర్నాకులం, సెప్టెంబర్ 10

కేరళ రాష్ట్రంలో పరిస్థితి నానాటికి దిగజారుతున్నదనీ, ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు లేశమైనా రక్షణ లేదనీ, ప్రతిపక్షాల కార్యకర్తలపై, ముఖ్యంగా కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులు ఇనుమడించినవనీ, కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీకమిటీలు నిన్నరాత్రి సంయుక్త సమావేశంలో తీర్మానించినవి.

పరస్పర విద్వేషాలు, వర్గ విభేదాలతో కలుషితమైన వాతావరణం కేరళ రాష్ట్రంలో తాండవిస్తున్నదనీ, ఈ పరిస్థితిని చక్కదిద్ద వలసిన బాధ్యత కేరళ విజ్ఞానవంతులందరిపైనా ఉన్నదనీ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఢేబరు నేడు ప్రకటించారు.

కమ్యూనిస్టు పార్టీ నాయకులు అవలంబిస్తున్న వైఖరి, కమ్యూనిస్టు ప్రభుత్వం అనుసరిస్తున్న కొన్ని విధానాలే ప్రస్తుత పరిస్థితికి కారణ భూతమని శ్రీ ఢేబర్ అన్నారు. ప్రభుత్వము, పార్టీ కూడా తమ విధానాలను పునః పరిశీలన చేసుకోవాలనీ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ ఇందుకు సడుం కట్టాలనీ ఆయన సూచించారు.

రాష్ట్రంలో తిరిగి ప్రజా స్వామ్య పాలు ప్రభుత్వం నెలకొల్పాలని సర్వత్రా ప్రజలు ఎదురు చూస్తున్నందుకు ఆయన హర్షం వెల్లడించారు. ముఖ్యమంత్రి ఆయన వార్తీ వారు వామాటలను పాటించక పోవచ్చు. కాని వారు ప్రజాభిప్రాయాన్ని పాటించ తప్పదు అన్నారాయన.

గత సంవత్సరం జూలై నెలలో ముఖ్యమంత్రి తన పార్టీ విధానాలను ప్రకటించినప్పుడే, ప్రజలు రక్షణలోపించినట్టు భావించటం ప్రారంభించారని శ్రీ ఢేబర్ అన్నారు. తన అభిప్రాయాలను ముఖ్యమంత్రికి తెలియ జేశానని, అయితే ముఖ్యమంత్రి తన మాటలను పెడచెవిని పెట్టారనీ, తనను పార్టీ వాదిగా వారు భావించారన

పశ్చిమ బెంగాల్‌కు 5 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు

కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

కలకత్తా, సెప్టెంబర్ 10

వచ్చే మూడు నెలలలో ఆహార సమస్యను ఎదుర్కొనటానికిగాను పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి మూడు లక్షల టన్నులకు పైగా ఆహార ధాన్యాలను కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం నిశ్చయించినది.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బి. సి. రాయ్‌పై విషయాన్ని నేడక్కడ వెల్లడించారు.

పశ్చిమ బెంగాల్ మంత్రులు, పార్లమెంటు సభ్యులు నిన్న కేంద్ర ఆహార మంత్రి శ్రీ అతుల్ ప్రసాద్ జైన్‌తో జరిపిన చర్చల పర్యవసానంగా పై నిర్ణయం గైకొనబడినట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు.

కేరళ గవర్నర్ ఆంతరంగిక కార్యదర్శి

శ్రీ వి. కామేశ్వరరావు గారు (సెలవుపై హైదరాబాదుకు విచ్చేసిరి) వాయుచున్నారు; కంటివరిజాన నిపుణుడు డాక్టర్ ఎస్. ఎమ్. లుఖ్మాన్ గారు హైదరాబాదీయులకు చిరపరిచితులే. వీరి నైపుణ్యత, వినీతనములే వీరి ఖ్యాతికి ముఖ్య కారణములు. వారు కంటివరిజానినిపుణుల కుటుంబమునుండి వచ్చినారు తమవంశంలో వీరు అనుభవజ్ఞులైన మూడవ పురుషుడు. మూడు తరాల నుంచి వీరి వృత్తి దినిపైనవే నడుచుచున్నది. వారు కూడా లుఖ్మాన్ గారిని కల్సుకోవటం తటస్థించింది. నా మేనకోడలు కండ్లకు పరీక్షించుటకు గాక వారి కుటుంబ సభ్యులు కొందరికి అద్దములు చేసి ఇచ్చిరి. ఇది విశ్వసించదగినవిగాను, లాభదాయకంగాఉన్నవి వీరి సేవ వాస్తవముగా ఎన్నదగినది. వీరి విజయాన్ని కాంక్షిస్తున్నాను

(సం) వి. కామేశ్వరరావు
25-2-57, హైదరాబాద్ క్యాంపు.

1958 సికిందరాబాద్ రేసెస్
ఆకర్షణీయ రోజు — ఆదివారం
సెప్టెంబర్ 14
నిజామ్ బంగారు కప్పు
పడవరోజు: మంగళవారం, సెప్టెంబరు 16
ఎనిమిదవరోజు- ఆదివారం, సెప్టెంబరు 21
బిహార్ బంగారు కప్పు
బుక్‌మేకర్స్, టోటలైజేటర్స్
పోర్ కాస్ట్, టేబుల్ ఇమెట్స్, డెయిలీ స్వీపర్స్
ఎస్. బిషిరుద్దీన్ అహమద్., వె. కల్నల్
గౌరవ కార్యదర్శి
సికిందరాబాద్ రేసింగ్ క్లబ్
(Rhan & Sons)

రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరువు రద్దు

హైకోర్టులో పాఠశాల రిట్ పిటిషన్ ఆమోదం

హైదరాబాదు, సెప్టెంబరు 9

ఉత్తరువు జ్యోతి రామలింగం హయ్యర్ ఎలిమెంటరీ స్కూలు మేనేజరు దాఖలు చేసిన రిట్ దరఖాస్తును ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఉమామహేశ్వరంగారు నేడు అంగీకరించారు. దరఖాస్తు దారుకు ఖర్చులు ఇవ్వాలని న్యాయమూర్తి నిర్ణయించారు పాఠశాల రికగ్నిషన్ గ్రాంటును రద్దు చేస్తూ 1954 అక్టోబరులో రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువును రద్దు చేశారు.

ఈ పాఠశాల 1940 జనవరిలో స్థాపించబడింది. దానికి రికగ్నిషన్ ఇవ్వబడింది, ప్రభుత్వ గ్రాంటు కూడా దానికి లభిస్తూ ఉన్నది. పాఠశాల మేనేజ్‌మెంట్‌లో అవకతవకలు ఉన్నాయనే కారణాన పాఠశాలకు డిప్యూటీ ఇన్‌స్పెక్టరు నియోగకపై జిల్లా విద్యాశాఖాధికారి పర్సనల్ అసిస్టెంటు (అప్పుడు డి. ఇ. ఓ. కార్యాలయం ఛార్జిలో ఉన్నవారు) రికగ్నిషన్నూ, గ్రాంటును రద్దు చేశారు. పాఠశాల మేనేజరు పాఠశాలల డివిజనల్ ఇన్‌స్పెక్టరు, రాష్ట్ర విద్యా శాఖాధికారికి చేసిన విజ్ఞప్తి ఫలితంగా 1953కు రిగ్నిషను, గ్రాంటు ఇవ్వబడింది, కాని 1954 లో జిల్లా విద్యా శాఖాధికారి రికగ్నిషన్ను, గ్రాంటును రద్దు చేశారు.

అంతట పాఠశాల మేనేజరు హైకోర్టులో దరఖాస్తుదాఖలు చేశాడు. విద్యాశాఖాధికారి జారీ చేసిన ఉత్తరువును, ఆంధ్రప్రభుత్వం జారీ చేసిన ఉత్తరువును, రద్దు చేసే అధికారం తమకు లేదన్న కారణాన్ తమకు హైకోర్టు దరఖాస్తును తోసివేసింది. అందుపై మేనేజరు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఈ దరఖాస్తు దాఖలు చేశారు.

న్యాయమూర్తి తన తీర్పులో ప్రభుత్వప్లీడరు వాదాన్ని తిరస్కరించారు రికగ్నిషను, గ్రాంటు రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి లేదన్నారు. నిబంధనల కింద జిల్లా విద్యాశాఖాధికారి చేయాలిస్తున్న అధికారం 'క్వాజీ-జ్యుడిషియల్' అధికారాలవడం వల్ల నర్షియారరీ రిట్ జారీ చేయవచ్చునని అన్నారు. రికగ్నిషన్ను రద్దు చేస్తే పాఠశాలకు నష్టం కలుగుతుంది కనుక రికగ్నిషన్ను రద్దు చేయడానికి పూర్వం పాఠశాల మేనేజరుకు అవకాశం యివ్వాలి. ఇట్టి అవకాశం ఇవ్వకపోతే కారణాలను సమోదు చేసుకోక పోతే, సాక్ష్యం పుచ్చుకోక పోతే డివిజనల్ ఇన్‌స్పెక్టరుకు అపీలు చేసుకోడానికి నిబంధనల ననుసరించి ఇవ్వబడిన హక్కును కేవలం నామమాత్రమైనదిగాఉంటుంది పాఠశాలల డివిజనల్ ఇన్‌స్పెక్టరు అపీలును దాని బాగోగుల ననుసరించి పరిష్కారం చేయలేదు. ప్రభుత్వం నుంచి వచ్చిన సందేశాన్ని అనుసరించి జిల్లా విద్యా శాఖాధికారి పాఠశాల రికగ్నిషన్ను రద్దు చేశారు గాని తన విచక్షణను ఉపయోగించలేదు. నిబంధనల ననుసరించి అతడు తన విచక్షణను ఉపయోగించి తరువాత రికగ్నిషన్ను రద్దు చేయవలసి ఉన్నది. అని న్యాయమూర్తి తమతీర్పులో అన్నారు

మూడవ సృష్టిన్

అంతరిక్షం లోఎంత కాలం ఉంటుంది?

రచన: వై. మొకోజోవ.

కృత్రిమ ఉపగ్రహాలేగాని, సహజమైన ఉపగ్రహాలేగాని గ్రహాలచుట్టూ వాటి గురుత్వాకర్షణ ప్రభావాన్ననుసరించి, బాహ్యమైన మరొకశక్తి దాని పరిభ్రమణానికి అంతరాయాన్ని కలిగించనంతకాలం తిరుగుతూనే ఉంటాయని ఖగోళ విజ్ఞానసూత్రాలవల్ల మనకు తెలియవస్తుంది.

కృత్రిమ భూఉపగ్రహానికి వాతావరణపు ఒరిపిడి ఇలాంటిబాహ్యశక్తిగా పనిచేస్తుంది, ఉపగ్రహం భూమిచుట్టూ యెంతకాలం తిరిగేది దినిపైనవేఆధారపడిఉంటుంది. ఇప్పటివరకు యెగురవేయబడిన కృత్రిమఉపగ్రహాలు అతి పలచనైన వాతావరణపు పొరల్లోంచి పయనిస్తూవచ్చాయి, అక్కడి సాంద్రత భూమిమీదిసాంద్రతలో నాలుగువందలకోట్ల లో ఒకభాగంఉంటుంది. ఉపగ్రహం భూమిచుట్టూ తిరిగే సందర్భంలో భూమి వైపు వచ్చే అతి చేరువ స్థాయిలో వాతావరణపు ఒరిపిడి శక్తి చదరపు మీటర్‌లో రెండు గ్రాములకంటే మించి ఉండదు. అయినప్పటికీ గూడా ఈ ఒరిపిడి శక్తి ఉపగ్రహం యొక్క పరిభ్రమణంపైన తగినంత ప్రభావాన్ని కలుగ జేస్తుంది, ఆ ప్రభావంవల్లనే ఉపగ్రహాలు భూమికి కూలి పోతూ ఉంటాయి.

వాతావరణపు ఒరిపిడి మూలంగా ఉపగ్రహపు పరిభ్రమణ శక్తి (ఎనర్జీ) క్రమంగా భంగపడుతూ వస్తుంది. తత్ఫలితంగా దాని కక్ష్యకుంచుకు పోతూ భూతలానికి చేరువకు వచ్చేస్తుంది ఇలా చేరువకు వస్తున్న కొద్దీ భూమి చుట్టూ ఒక సారి తిరిగి రావడానికి పట్టే కాల పరిమితి కూడా తగ్గి పోతుంది.

కృత్రిమ భూఉపగ్రహాలు వాటికక్ష్యలో భూమి చుట్టూ తిరిగే పద్ధతిలో ఒక నిశ్చిత లక్షణం అగుపడుతుంది భూమి చుట్టూ ఉపగ్రహం తిరిగే కాల పరిమితి దాని కక్ష్య యొక్క వ్యాసరేఖపైన ఆధారపడి ఉంటుంది. అందువల్ల భూమి చుట్టూ తిరిగే కాల పరిమితి తగ్గుదలను బట్టి కక్ష్య యొక్క కొలతలలో వస్తున్న మార్పులనూ, భూతలాని ఉపగ్రహం యే స్థాయిలో ఉన్నదన్న విషయాన్ని కొంతవరకు అంచనా వేయవచ్చును.

వాతావరణపు ఒరిపిడి మూలంగా కృత్రిమ ఉపగ్రహపు కక్ష్య యొక్క నీచస్థాయి కంటే ఉచ్చ స్థాయి త్వరిత వేగంతో తగ్గి పోతూ వస్తుంది. తత్ఫలితంగా మొదట్లో అండాకారంలో ఉండే కక్ష్య అంతకంతకూ గుండ్రనికాకారాన్ని దాలుస్తుంది వాతావరణపు ఒరిపిడి అధికమవుతూ, చిట్ట చివరికి ఉపగ్రహం వాతావరణపు దళసరి పొరల్లోకి ప్రవేశించి దగ్ధమైపోతుంది. ఉపగ్రహం భూమి చుట్టూ ఒకసారి తిరిగి వచ్చేకాల పరిమితి అతి తక్కువ పరిమితికి. అనగా 87.8 నిముషాలకు తగ్గిపోయినప్పుడు ఇలా జరుగుతుంది.

ఉపగ్రహం భూమిచుట్టూ యెంతకాలం తిరుగుతూ ఉంటుందన్న విషయం రెండు అంశాలపైన ఆధారపడి ఉంటుంది. వాతావరణపు ఒరిపిడి పరిమాణం అందులో ఒకటి, రెండవది భూమిచుట్టూ ఉపగ్రహం తిరిగి రావడానికి పట్టే కాల పరిమితి. వాతావరణపు ఒరిపిడి ప్రభావం యెంత తక్కువగా ఉండి, భూమి చుట్టూ తిరిగి వచ్చే కాలపరిమితి యెంత యెక్కువగా ఉంటే అంత యెక్కువ కాలం కృత్రిమ ఉపగ్రహం భూమి చుట్టూ తిరుగుతూ ఉంటుంది.

ఉపగ్రహం పరిభ్రమణ వేగంపైన పడే వాతావరణపు ఒరిపిడి ప్రభావం తీవ్రత కక్ష్యయొక్క నీచస్థాయిపైన ఉపగ్రహంయొక్క బరువుపైనా ఆధారపడి ఉంటుంది. ఈ దిగువ నిచ్చిన సంఖ్యా వివరాలు కృత్రిమ ఉపగ్రహం అంతరిక్షంలో ఉండే కాలపరిమితిపైన వాటి కక్ష్యలయొక్క నీచస్థాయిల యెలాంటి ప్రభావాన్ని కలుగజేస్తాయో స్పష్టపరుస్తాయి. ఒక ఉపగ్రహం యొక్క కక్ష్య దాదాపు గుండ్రనిగా ఉండి దాని నీచస్థాయి 1.00 కిలో మీటర్ల యెత్తులో ఉండినట్లయితే అది భూమి చుట్టూ దాదాపు శాశ్వతంగా అంతరిక్షంలో తిరుగుతూ ఉంటుంది. కక్ష్య యొక్క నీచ స్థాయి గనుక 500 కిలో మీటర్ల యెత్తు ఉన్నట్లయితే. ఆ కృత్రిమ ఉపగ్రహం బరువు ననుసరించే అది అంతరిక్షంలో రెండు మొదలుకొని యేడు సంవత్సరాల వరకు ఉంటుంది. ఉపగ్రహం కక్ష్య నీచ స్థాయి 160 కిలో మీటర్ల యెత్తు ఉన్నట్లయితే అది భూమి చుట్టూ ఒకే పర్యాయం తిరిగి వచ్చి పడిపోతుంది.

ఉపగ్రహపు భారం అంత ముఖ్యమైన విషయం కాదు, అది నిర్మింపబడే రూపాన్ననుసరించి అది యెక్కువ కాలం అంతరిక్షంలో ఉండేటట్లుగా చేయ వచ్చును,

ఈ విషయాలపైన ఆధారపడే విధమ, ద్వితీయ ఉపగ్రహాలు అంత కాలం అంతరిక్షంలో ఉంటూ భూమి చుట్టూ తిరిగాయి.

మొదటి కృత్రిమ ఉపగ్రహమూ, దాని వాహక రాకెట్టూ (అప్పుడు వదిలేశారు) వదిలేశారు వాటి నీచస్థాయి భూమి చుట్టూ తిరిగివచ్చే కాలపరిమితి ఒకే విధంగా ఉంటూ వచ్చాయి, కాని వాటి బరువులలోని తేడాల మూలంగా ఇరవైనాలుగు గంటల్లో నే అవి భూమి చుట్టూ తిరిగి వచ్చే కాలపరిమితులలో తేడా యేర్పడింది. అందువల్ల నే మొదటి కృత్రిమ ఉపగ్రహం అంతరిక్షంలో 24 రోజులపాటు ఉండగా దాని వాహక రాకెట్ 61 రోజులుమాత్రమే ఉన్నది

కాని రెండవ కృత్రిమ ఉపగ్రహం భూమిచుట్టూ 163 రోజులు తిరిగింది. భూమిచుట్టూ ఒకసారి తిరిగి రావడానికి రెండవ కృత్రిమ ఉపగ్రహం 103.7 నిముషాలు, అనగా మొదటి కృత్రిమ ఉపగ్రహం కంటే 7.6 నిముషాల యెక్కువ కాలాన్ని తీసుకొంటూ ఉండడంవల్ల కి అది అంత యెక్కువ కాలం అంతరిక్షంలో ఉండగలిగింది.

మూడవ కృత్రిమ ఉపగ్రహం దాదాపు మొదటి రెండు కృత్రిమ ఉపగ్రహాల కక్ష్యలనీచస్థాయిగల కక్ష్యలో ప్రవేశ పెట్టబడింది. కాని ప్రారంభంలో అది భూమిచుట్టూ తిరిగి వస్తూ ఉండిన కాల పరిమితిమాత్రం 106 నిముషాలే ఈ కృత్రిమ ఉపగ్రహం యొక్క మరొక విశిష్టత దాని యొక్క భారం. భారం యెక్కువ కావడం వల్ల అది భూమి చుట్టూ తిరిగి వచ్చే కాల పరిమితి రెండవ కృత్రిమ ఉపగ్రహం విషయంలో కంటే యెక్కువ వేగంతో తగ్గుతూ వస్తుంది. మూడవ కృత్రిమ ఉపగ్రహం భూమి చుట్టూ 500 దినాలకు (ఒకటిన్నర సంవత్సరాలకు) తక్కువగాకుండా తిరుగుతుందని, దాని వాహక రాకెట్టు దాదాపు ఆరు మాసాల పాటు తిరుగుతుందనీ మొదటి అంచనాల వల్ల తెలియవస్తుంది.

చర్చలు ప్రయోజనకరంగా ఉన్నవని పాక్ ప్రధాని ప్రకటన

నూన్ దంపతులకు విమానాశ్రయంలో నెహ్రూ ప్రభృతుల వీడ్కోలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11

గత రెండు రోజులుగా తాను ప్రధాని శ్రీ నెహ్రూతో జరిపిన సంభాషణలు "చాలా ప్రయోజనకరమైనవ"నిపాక్ ప్రధాని శ్రీ ఫిరోజ్‌ఖాన్‌నూన్ నేడిక్కడ వ్యాఖ్యానించారు.

చర్చలు మీకు తృప్తి కలిగించినవా అన్న ప్రశ్నకు ఆయన సూటిగా సమాధానం చెప్ప నిరాకరించారు,

కరాచీ వెళ్ళటానికి ముందు ఆయన విమానాశ్రయంలో పత్రికా విలేఖరులతో ముచ్చటించారు. చర్చలు మీకు తృప్తి కలిగించినవా అని ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు ఆయన ఇలా సమాధాన మిచ్చారు.

శ్రీ నూన్: తృప్తిపడవలసినది నేను కాదు. భారత,పాకిస్తాన్ ప్రజలు తృప్తి పడాలి.

ప్రశ్న: మీరు ఢిల్లీ వచ్చిన వెంటనే వచ్చిన పని నెరవేరగలదని ఆశాభావం వెల్లడించారు. మరి కార్యం నెరవేరినదా?

శ్రీ నూన్: వచ్చిన పని క్షణంలో నెరవేరేది కాదు. ఐదు నిమిషాలలో భోజనం ముగించేటట్టు పూర్తిచేసేపని కాదిది. కొంతకాలం వరకు వ్యవహారం కొనసాగుతుంది.

ప్రశ్న: మీరుమళ్లీ శ్రీ నెహ్రూను కలుసుకొనే అవకాశాలేమైనా ఉన్నాయా?

శ్రీ నూన్: ఎందుకు లేవు, తప్పక కలుసుకొనగలవనే ఆశిస్తున్నాను.

శ్రీ నూన్ దంపతులకు విమానాశ్రయంలో శ్రీ నెహ్రూ, ఆయన కుమార్తె, శ్రీమతి ఇందిరాగాంధీగార్లు వీడ్కోలిచ్చారు. కేంద్ర మంత్రులు, సైనికాధికారులు, రాయబారులువిమానాశ్రయానికి వచ్చారు.

మంత్రుల పర్యటనలు

హైదరాబాద్, సెప్టెంబర్ 10

ప్లానింగ్, అభివృద్ధి శాఖామాత్యులు శ్రీ వి. బి. రాజు గారు సెప్టెంబరు 17వ తేదీ మధ్యాహ్నం 1-55 గంటలకు విమానంలో న్యూఢిల్లీకి బైలుదేరుతారు. తిరిగి వారు 22వ తేదీన నగరానికి వస్తారు

0 0 0

రెవెన్యూ శాఖామాత్యులు శ్రీ కొండా వెంకటరావు గారు సెప్టెంబరు 13వ తేదీ రాత్రి 8.45గంటలకు విజయవాడ, గుంటూరు ప్రాంతాల పర్యటనకు బైలుదేరుతారు. తిరిగి వారు 16వ తేదీ ఉ. 6-25 గంటలకు హైదరాబాద్ వస్తారు.

సిమెంటు ధరలు

హైదరాబాద్, సెప్టెంబర్ 10

సికిందరాబాద్‌లోని సిమెంటు మార్కెటింగ్ కంపెనీకి చెందిన వార్తా రోజువారీ గ్రామంలో సిమెంటు ధరల్లో అమ్మకందారు బస్తా 1 కి రు. 0.87 చొప్పున ప్రభుత్వం నిర్ణయించింది.

సహకార కృషిని మొదటనే భారీ ఎత్తున ప్రారంభించ రాదు

వ్యవసాయశాఖ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి హెచ్చరిక

హైదరాబాద్, సెప్టెంబర్ 10

సహకార కృషిని, లేదా సమిష్టి వ్యవసాయాన్ని మొదటనే భారీ ఎత్తున ప్రారంభించ కూడదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి ఈరోజున ఇక్కడ హెచ్చరించారు

బ్రదుకా వాణిజ్యశాఖాశాల ఆంతర్-కళాశాల ప్లానింగ్ రంగం జరిపిన జాతీయ ప్రణాళిక దినోత్సవాలకు మంత్రి శ్రీ తిమ్మారెడ్డి అధ్యక్షత వహిస్తూ సహకార వ్యవసాయ విధానాన్ని, సమిష్టి వ్యవసాయ విధానాన్ని చిన్న ఎత్తున ప్రారంభించి, దాని ఫలితాలను తెలుసుకొని తరువాత దాన్ని భారీ ఎత్తున ప్రారంభించాలని అన్నారు.

ఈ సభలో ప్లానింగ్ శాఖ మంత్రి శ్రీ వి. బి. రాజు గారు కూడా ప్రసంగించారు.

శ్రీ తిమ్మారెడ్డి తమ ప్రసంగంలో ఇలా అన్నారు:

"సహకారకృషికి నేనుప్రతికూలుడను కాను, ఐనప్పటికి సహకారకృషిని అతిమాత్రంగే వారు మెల్లమెల్లగా ముందడుగు వేయాలి. లేక పోతే ప్రస్తుత వ్యవస్థ తారుమారై పోతుంది. వ్యవసాయోత్పత్తి దెబ్బతింటుంది. దేశంలో సహకారోద్యమం చెప్ప దగినంతగా జయప్రదం కాలేదు. ఈ విషయాన్ని ఎవ్వరూ కాదనజాలరు. ఉద్యమంలో అనేక లోపాలు ఉన్నాయని భారతీయ రిజర్వు బ్యాంకు సహకారోద్యమం విషయమై నిర్మించిన నివేదిక తెలుపుతున్నది. అర్థిక వ్యవస్థ గురించి చర్చించిన విషయాల్లో మనం వాస్తవిక దృష్టి కలిగి ఉండాలే కేవలము ఆదర్శ దృష్టి పనికిరాదు స్యాలో సమిష్టి వ్యవసాయ విధానం గాంచిందని తెలుస్తున్నది కనుక సహకార వ్యవసాయాన్ని ప్రవేశ పెట్టి చూచింది. కాబట్టి అక్కడగూడా అది అపజయం గాంచిందనీ, కనుక ఆ విధానాన్ని విడనాడిందని తెలుస్తున్నది. కనుక సహకార కృషిని, సమిష్టి వ్యవసాయాన్ని చిన్నత్తున ప్రవేశపెట్టి, దాని ఫలితాలను తెలుసుకొని, మంచి ఫలితాలు కలిగితే, భారీఎత్తున ప్రారంభించడం మంచిది."

భయానికి కారణమేమీ లేదు

"ప్రజలకుఖర్చావడం గొప్పేటంతగా దేశంలో ఆహార ధాన్యాలలోటుయేర్పడిందని తలిచేవారిలో నేనొకడను కాను దేశంలో ఆహారధాన్యాల లోటు యేర్పడిందని కొద్దిమంది మాత్రమే గగ్గోలుపెడుతున్నారుఅధికంగాపండించే రైతులకు సౌకర్యాలు కల్పించి వారిని ప్రోత్సహించడమే అధిక ఆహారోత్పత్తికి ఉత్తమ మార్గం ఇంతేగాక వైద్యసహాయము, విద్య మొదలైన ముఖ్య సౌకర్యాలే రైతులకు లేవు, భూమిపై డబ్బు పెట్టుబడి పెట్టడం కంటె పట్టణ ప్రాంతాలలో అట్టిపెట్టడమూ, పరిశ్రమలపై పెట్టుబడి పెట్టడము వారికి లాభసాటిగా కనిపిస్తున్నది. ఫలితం విద్యావంతులైన గ్రామస్థులు గ్రామాలను వదలి పెట్టి పట్టణ ప్రాంతాలకు వెడుతున్నారు."

సాంఘిక న్యాయం

"కేవలము భూవసతులకు మాత్రమే పరిమితి యేర్పరచడం వల్ల ఆర్థిక సమత్వమూ, సాంఘికన్యాయమూ యేర్పడదు. పరిశ్రమలు, పట్టణాలలోనిఆస్తులు, బ్యాంకులలో పెట్టుబళ్లు మొదలైనవాటికి గూడా పరిమితి యేర్పరచాలి ఈనాడు వ్యవసాయదార్లకు సంఘంలో తగినస్థానంలేదు. వారినితనడిస్తున్నారు తమ వ్యవసాయదార్లను అవమానించే దేశంలో వ్యవసాయోత్పత్తి హెచ్చుకాలేదు. ఇంతేగాక వ్యవసాయ పద్ధతులలో జరిగే మార్పులు మెల్లగా జరగాలి, లాభసాటిగా ఉంటుందనే గట్టి నమ్మకం యేర్పడితేనేగాని వ్యవసాయదార్లు కొత్త పద్ధతులను అవలంబించరు; అది వారి స్వభావం" అని శ్రీ తిమ్మారెడ్డిగారు ప్రసంగించారు.

శ్రీ వి.బి. రాజు సూచనలు

ప్లానింగ్ మంత్రి శ్రీ వి.బి. రాజు గారు ఉత్సవాలను ప్రారంభిస్తూ ఇలా అన్నారు: "భూసంస్కరణలు సహకార వ్యవసాయానికి సాధనాలు మాత్రమే గాని లక్ష్యాలు కావు, భూ వసతులలో వ్యత్యాసం తొలగించి సాధ్యమైనంత సమత్వం తీసుకొని వస్తేనే గాని అధికంగా ఉత్పత్తి చేసే ఉత్సాహం రైతులకు కలగదు, వాస్తవిక పరిస్థితుల దృష్ట్యా చూచినట్లయితే ఆహారోత్పత్తి హెచ్చడానికి కర్షక సహకార సంఘాల రూపమైన ఒక క్రొత్త సంస్థ యేర్పడడం అవసరం, హెచ్చుగా ఉత్పత్తి చేసే ఉత్సాహం రైతుకు కలగడానికి ధరగూడా కొంతవరకు కారణమే. కాము పండించినదానికి తగిన ధర రాకపోతే రైతు నిరుత్సాహ పడతాడు. దేశంలో వ్యవసాయోత్పత్తి హెచ్చింది. కాని ఈ పెరుగుదల జనాభా పెరుగుదలకు అనుగుణంగా లేదు. వ్యవసాయోత్పత్తికి కనిష్ట ధర, గరిష్టధర నిర్ణయించాలి. ధర కనిష్టధర కంటె తగ్గినప్పుడు, గరిష్టధర కంటె హెచ్చినప్పుడు ప్రభుత్వం జోక్యం కలిగించుకొని ఉత్పత్తిదారుకు, వినియోగదారుకు న్యాయం చేకూర్చాలి, ప్రణాళిక కార్యక్రమాలను అమలు పరచటంలో ఘనవిజయం సాధించినందుకుమనం గర్వించాలి" అని శ్రీ రాజుగారు ఉపన్యసించారు,

ధరవరలు

కొత్తూరు సీతయ్య గుప్త దుకాణం

హైదరాబాద్
ఉస్మాన్‌గంజ్ ఫోన్: 4255

గురువారం 11-9-1958

సన్నబియ్యం కొ॥	65-0-0	74-0-0
దొడ్డు బి॥	55-0-0	57-0-0
బి॥ అక్కుల్లు	60-0-0	68-0-0
19 వ నెంబరు	57-0-0	61-0-0
24 నెంబరు బి॥	66-0-0	69-0-0
కుసుమ బి॥	62-0-0	—
ఢిల్లీలోగాలు బి॥	68-0-0	64-0-0
నె. 12 బియ్యం	64-0-0	64-8-0
తొవ్వలు-తెల్లవి	41-0-0	42-8-0
" చట్టి	41-0-0	41-8-0
" పచ్చ	38-8-0	39-0-0
పసుపు	50-0-0	58-0-0
కందులు	58-0-0	68-0-0
ఎర్ర కందులు బి॥	55-0-0	58-0-0
పెసలు	56-0-0	62-4-0
మినుములు	50-0-0	52-0-0
శనగలు	56-0-0	57-0-0
ఉలవలు	40-8-0	—
శెల్లము	40-0-0	55-0-0
మిర్చి	165-0-0	220-0-0
చింతపండు	58-0-0	66-0-0
ఉల్లిగడ్డ	16-0-0	22-15-0
గోధుమలు	78-0-0	82-4-0
మక్కగోధుమలు	76-8-0	—
కుసుమలు	47-0-0	50-0-0
నువ్వులు	90-0-0	108-12-0
ఇలాతివలుకు బి॥	68-0-0	69-0-0
ఇలాతివలుకు పె॥	90-0-0	94-0-0
ఆముదాలు	68-0-0	64-0-0
పత్తిగింజలు	85-8-0	87-0-0
మూట 12 పేర్లు	17-14-0	—
కండిపప్పు పె॥	79-0-0	85-0-0
కండిపప్పు చి॥	72-0-0	78-0-0
మినప పప్పు	67-0-0	70-0-0
పెసర పప్పు	70-0-0	64-0-0
శనగ పప్పు	70-0-0	70-8-0
నిరశనగపప్పు	70-0-0	88-0-0
లంకపప్పు	71-0-0	72-0-0
ధనియాలు	48-2-0	60-0-0
యిలాతివాగు	62-0-0	65-0-0

ఆంధ్ర
సుప్రసిద్ధ గర్భశోకనివారిణి
క్లేసరికుటీరం ప్రైవేట్ లిమిటెడ్
కాకినాడ-14.
-:ఆంధ్ర ప్రదేశ్‌కు ఏజంట్లు:-
సీతారామజనరల్ స్టోర్స్ ఏజన్సీస్
విజయవాడ - సికిందరాబాద్

నేడు 3 గంటలకు ప్రారంభం
ఎ.వి.ఎమ్. వారి
భాభి
బల్‌రాజ్ సాహనీ, పండరీబాయ్, శ్యామా, నందా, అగా ఇత్యాదులు
పురజనుల కోరికపై తిరిగి ప్రదర్శింప బడుతున్నది
ఆటల సమయాలు
3-00, 6-15, 9-30
అలంకార్—సికిందరాబాద్
(Bahar)

నేడు మ్యాటినీతో ప్రారంభం!
వినాయక చవితికి ప్రత్యేక ఆకర్షణ!
ఏ.వి.ఎం వారి
భూకైలాస్
(తెలుగు)
నాగేశ్వరరావు, ఎన్. టి. రామారావు, జమున, సరోజ, హెలెన్, కమలాలక్ష్మణ్, గోపీకృష్ణ
ఆటల సమయాలు: 2-45, 6.00, 9-30
ప్రభాత్ హైదరాబాద్
AVM కూడా సమర్పిస్తున్నది
(Bahar)

పండిత డి.గోపాలాచార్యులవారి
అరుణా
గర్భాశయ టానిక్
Diamond 1898 1958 Jubilee
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్, మదరాసు-17.

శనివారం, సెప్టెంబర్ 13, 1958

హైదరాబాద్

హైదరాబాద్—ఎ

405.4 మి (740 కిలోసై)
ఉ॥ 6-50 సుప్రభాత్, కార్యక్రమ వివరణ 7-00 తెలుగున వార్తలు 7-15 ఆర్. స్వామివాధన్ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 కర్ణాటక సంగీత పాఠము 8-45 సుగమ్ సంగీత్ 9-00 ప్రసార సమాప్తి
మ॥ 12-30 చిత్రజగత్ 1-00 వనితావాణి 1-30 చిత్రసీమ 1-50 తెలుగున వార్తలు 2-00 శాస్త్రీయ సంగీతము 2-10 ఉర్దూలో వార్తలు 2-20 సుగమ్ సంగీత్ 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి. 4-00 బాలానందం 4-30 ప్రసార సమాప్తి.
సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామసీమ 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామసీమ 7 30 అఖండ భారతము: పండిత కృష్టిలో (ప్రసంగము) జటావల్లభుల పురుషోత్తం 7-40 విరామ సంగీతము 7-45 అంతర్రాష్ట్రీయ వార్తా సంగము (హిందీ) కె. ఆర్. నర్సింహా 7-55 విరామ సంగీతము 8-00 పి. వి. రాజగోపాల్: ప్రసంగము 8-15 వైయాకరణ్: శాస్త్రాయన్ ప్రసంగము (హిందీ) ఖండేరావ్ దేశ్‌పాండే 8-30 వార్తా వాహిని 8-40 విరామసంగీతము 8-45 కవితే ముఖ్‌సే (స్వీయకవిత) 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

హైదరాబాదు—బి

42.02 మి (7140 కిలోసై)
ఉ॥ 6-50 హైదరాబాద్ ఎ వలె 8-15 పి. కుప్పుస్వామి: వయోలిన్ 8-30 హైదరాబాద్ ఎ వలె 9-00 ప్రసార సమాప్తి.
90 86 మి (9720 కిలోసై)
మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 3-10 కల్లిదం నాగరాజారావు: వేణువు 3-30 హైదరాబాద్ ఎ వలె 3-5 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి
60 14 మి (4993 కిలోసై)
సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 7 45 వీణ: నిలయ విద్వాంసుడు 8-0 హైదరాబాద్ ఎ వలె 9-10 వాద్య సంగీతము 9-30 హైదరాబాద్ ఎ వలె 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

857.1 మీటర్లు (840 కిలోసై)
ఉ॥ 6 30 శుభోదయం 6.35 ప్రసార తరంగిణి 6-40 భక్తిరంజని 7-00 తెలుగున వార్తలు 7-15 ఉ. శ. సుబ్రహ్మణ్యం 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి.
మ॥ 1-00 వనితవాణి 1-30 శాస్త్రీయ సంగీత్ 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగున వార్తలు 2-00 బొమ్మలు 3-00 వాతావరణ సూచన, ప్ర
సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము, ప్రకటనలు, భరతం, వాతావరణము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాదువలె 7-40 విరామవాద్య సంగీతము 7-50 రేడియో వార్తా వాహిని 8-00 తి. కె సుబ్రహ్మణ్యం 8 30 వార్తావాహిని 8-40 సుగమ్ సంగీత

రాష్ట్రంలో చేనేత పరిశ్రమ ఇబ్బందులు

కేంద్ర మంత్రివద్దకు రాయబారం వెళ్లటానికి నిర్ణయం

హైదరాబాద్, సెప్టెంబరు 10

ప్రస్తుతం చేనేత పరిశ్రమకు కలుగుతున్న ఇబ్బందులను కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖమంత్రి విన్నవించడానికి ముగ్గురితో కూడిన ఒక రాయబార కమిటీని ఆంధ్రప్రదేశ్ చేనేత సహకారసంఘ కార్యవర్గం నిన్న నియమించింది.

ఈ ఇబ్బందులను చాటడానికి కార్యవర్గం అరు సూచనలు చేసింది. ఈ కోర్కెలను యూనియన్ వాణిజ్య, పరిశ్రమల శాఖమంత్రికి నివేదించాలని అదేశించింది.

ఈ కోర్కెలేవనగా: రసాయన ద్రవ్యాల ధరలు, రంగుల ధరలు విపరీతంగా హెచ్చడంవల్ల వాటిని దిగుమతి చేసుకోడానికి ఆంధ్రా చేనేత సహకార సంఘానికి లైసెన్సు ఇవ్వాలి, నూలుపై అంతర్ రాష్ట్ర అమ్మకం పన్నును రద్దు చేయాలి; రక్షణశాఖ ఇతర ప్రభుత్వ శాఖల అవసరాలకు చేనేత వస్త్రాలు కొనాలి; కొన్నిరకాల బట్టలను చేనేత రంగానికి కేటాయించాలి. చేనేత బట్టల అమ్మకంపై రూ. కి 6 పై, రిబేటును ఇకమీద కూడా యివ్వాలి. (ప్రత్యేక రిబేటు ఆగస్టు అఖరు వరకూ అమలులో ఉన్నది)

విస్తారంగా పేరుకొన్న చేనేత బట్టలు కొనడానికిగాను సంఘానికి రూ 10 లక్షలు అప్పుగా ఇవ్వాలని కార్యవర్గం రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రార్థించింది.

చేనేత పరిశ్రమకు శాశ్వతమైన రంగులను, రసాయన ద్రవ్యాలను దేశంలో ఉత్పత్తి అయ్యేరంగులు, రసాయన ద్రవ్యాలనుండి కేటాయించాలని యూనియన్ చెక్‌స్టయిల్ కమిషనర్ కోరబడివారు:

యూనియన్ వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రిని దర్శించే రాయబార వర్గంలో ఈ క్రిందివారు ఉన్నారు: వర్తకోద్యమకుడు శ్రీ ఐ. వీరభద్రరావ్, రాష్ట్ర అసెంబ్లీ సభ్యుడు శ్రీ ప్రగడకోటయ్యగారు, సంఘ డైరెక్టరు శ్రీ ఆర్. జగన్నాథరావ్ గారు.

చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న యిబ్బందులు

రాష్ట్ర ప్రభుత్వానికి సలహాబోర్డు సూచనలు

హైదరాబాద్, సెప్టెంబర్ 10

నూలు, రంగులు, రసాయన ద్రవ్యాల, ధరలు హెచ్చడం వల్లనూ, బట్టల నిల్వలు పేరుకొనడం వల్లనూ చేనేత పరిశ్రమకు కలుగుతున్న యిబ్బందులను తొలగించడానికి ఆంధ్రప్రదేశ్ చేనేత సలహా బోర్డు రాష్ట్ర ప్రభుత్వానికి అనేక సూచనలు చేసింది.

సెప్టెంబర్ 8 వ తేదీన బోర్డు నిర్వహించిన ఈ చర్చలు నేడు పత్రికలకు విడుదల చేయబడినవి.

నూలును అమ్మకం పన్ను నుండి మినహాయించాలని బోర్డు ఇదివరకే కోరిన కోర్కె పునరుద్ఘాటించబడింది. ఇతర రాష్ట్రాల నుండి కొన్న నూలుపై చెల్లించే అమ్మకం పన్నును సబ్సిడీ రూపంగా సెస్సుఫండునుంచి ఇవ్వాలని బోర్డు ప్రభుత్వాన్ని ప్రార్థించింది.

చేనేత సంఘాలకు సెస్ ఫండునుంచి అప్పు లిచ్చే పద్ధతిని పునరుద్ధరించాలని బోర్డు ప్రభుత్వానికి సలహా యిచ్చింది.

ప్రభుత్వం చేనేత సంఘాలకు నూలు రంగులు, రసాయన ద్రవ్యాలను సరసమైన ధరకు సరఫరా చేయాల్సి ఉపయోగదార్లకు లైసెన్సు క్రింద రంగులను రసాయన ద్రవ్యాలను దిగుమతి చేయనివ్వాలని బోర్డు సలహా యిచ్చింది.

పట్టు- చేనేత సహకార సంఘాలలో బట్టల నిల్వలు విశేషంగా పేరుకొన్నవని, ఈ నిల్వలను కొని వాటి అమ్మకానికి యేర్పాట్లు చేయడానికి కేంద్ర చేనేత సంఘాలు నిశ్చయించాలని బోర్డు వారు తెలిపారు. ఈ కేంద్ర సంఘాలు చిన్న సంఘాలకు ఇచ్చిన అప్పులను రాష్ట్ర ప్రభుత్వం గ్యారంటీచేసి ఉండడం వల్ల బట్టకొని తిరిగి అమ్మడంలో కేంద్ర బ్యాంకుకు కలిగే నష్టాన్ని ప్రభుత్వం భరించేయాలని సలహా బోర్డు సూచించింది. ప్రస్తుత సలహా బోర్డు స్థానే చట్టబద్ధమైన చేనేత బోర్డును స్థాపించాలని కూడా బోర్డు ప్రభుత్వానికి సలహా యిచ్చింది.

వాతావరణం

హైదరాబాద్, సెప్టెంబర్ 10

కోస్తా ఆంధ్ర ప్రదేశ్ లో స్థానికంగానూ, తెలంగాణాలో అక్కడక్కడ వర్షం పడినది. రాయలసీమలో వాతావరణం పొడిగా ఉన్నది. విశాఖపట్టణంలో 6 సెంటుమీటర్లు గన్న వరంలో 2 సెంటుమీటర్లు వర్షం పడినది.

రేపు సాయంత్రం వరకు వాతావరణ సూచన:

ఉత్తర కోస్తా ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణా ప్రాంతంలో వర్షంగాని, కనీసం జల్లులుగాని పడవచ్చు. దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్ లో కూడా అక్కడక్కడ జల్లులు పడవచ్చు. జంటనగరాలలో వాతావరణం సాధారణంగా ఉంటుంది.

వ్యవసాయదారులకు వాతావరణ సూచన,

తెలంగాణా, శ్రీకాకుళం, విశాఖపట్టణం, కృష్ణా, తూర్పు పశ్చిమ గోదావరిజిల్లాలలో వర్షం పడవచ్చు. రాయలసీమలో వాతావరణం పొడిగా ఉంటుంది. మిగిలిన జిల్లాలలో అక్కడక్కడ చెదురుగా జల్లులు పడవచ్చు.

ఉష్ణోగ్రత వివరాలు

గరిష్ట ఉష్ణోగ్రత: 86 డిగ్రీలు. కనిష్ట ఉష్ణోగ్రత: 70 డిగ్రీలు నేటి ఉదయం 8.30 గంటలకు ఉష్ణోగ్రత: 74 డిగ్రీలు.

రిబేటు మొత్తం చెల్లింపు

ప్రభుత్వానికి చేనేత పారిశ్రామికుల విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబర్ 10

ఈ నెల ఆరవ తేదీ సాయంత్రం కేంద్ర చేనేత సహకార సంఘ కార్యాలయములో శ్రీ వి. శంకరయ్య గారి అధ్యక్షతన హైదరాబాద్ ప్రాంతీయ చేనేత కాంగ్రెస్ కార్యవర్గ సమావేశము జరిగినది.

సభవారు ఈ క్రింది తీర్మానాలను ఆమోదించారు:

తెలంగాణ ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు 54-55, 55-56, సంవత్సరముల సబ్సిడీ కొన్ని వేల రూపాయల వరకు మంజూరు కాక ఆగియున్నవి. చేనేత సహకార సంఘాలకు అవసరమైన ఆర్థిక సహాయము దాదాపు 3 సంవత్సరముల నుండి ఏ మాత్రం జరుగలేదు. అందువల్ల కల్లు ఆర్థిక యిబ్బందిచే పారిశ్రామికులకు సంఘాలు తగినంత పని కల్పించలేక పోవుచున్నవి.

1. చేనేతకొరకు ప్రత్యేకంగా ప్రభుత్వశాఖ ఏర్పాటు చేయబడి నప్పటికీ రిబేటు బిల్లుల మంజూరీలో ఈ విధంగా జాగు జరగడము చాలా విచారకరం కావున 54-55, 55-56 సంవత్సరాల బాపతు రిబేటు బిల్లులు ఒక మాసము రోజులలో మంజూరీ చేయుటకు అవసరమైన ప్రత్యేక యేర్పాట్లు చేయవలెనని హేండ్లూం డైరెక్టరు గారిని ఈ కమిటీ గట్టిగా కోరుచున్నది.

2. తెలంగాణములోని చేనేత సహకార సంఘాలు, వాటిలో చేరిన సభ్యుల యొక్క సంఖ్య దృష్ట్యా ఆర్థికముగా తగినంత బలముగా లేవు. అందువల్ల సభ్యులైన పారిశ్రామికు లందరికి అవి పని కల్పించజాలక పోవుచున్నవి. ప్రభుత్వము నుండి కూడా సభ్యులందరికి పని కల్పించుట కొరకు అవసరమైనంత ఆర్థిక సహాయము వచ్చుటలేదు. ఈ పరిస్థితులలో రిబేటుకు సంబంధించి పూర్వాంధ్ర, తెలంగాణా ప్రాంతముల కొరకు ఒకే విధానము అవలంబించుట కై తీసుకొనబడిన హేండ్లూం డైరెక్టరు గారి చర్యలు తెలంగాణా కొరకు అననుకూలంగా ఉన్నది. పారిశ్రామికులకు నూలుయిచ్చివారు. వస్త్రములు ఉత్పత్తిచేసిన తర్వాత, కూలి చెల్లించి పొందిన వస్త్రముల విక్రయముపై మాత్రమే రిబేటు ఇవ్వవలయునన్న నియమము సరియైనది కాదని ఈ కమిటీ భావిస్తున్నది. ఈ పద్ధతివల్ల వస్త్రములు ఉత్పత్తి చేయుటకు తగు ఆర్థిక సహాయము వ్యయముగా చేసుకొన్న సభ్య పారిశ్రామికులు ఉత్పత్తి చేసిన వస్త్రములకు మార్కుటు వ్యవస్థ ప్రాథమిక సంఘములు చేయజాలకున్నవి. కావున తెలంగాణాలోని ప్రత్యేక పరిస్థితులను గమనించి సభ్యులైన పారిశ్రామికులు స్వయముగా ఉత్పత్తిచేసి తమ సంఘమునకు సప్లయి చేయగల్గిన మేరకు, వారి నుండి అట్టి వస్త్రములను ఖరీదుచేసి, వాటిపై రిబేటు యిచ్చి విక్రయము యేర్పాట్లు చేయుటకు ప్రాథమిక చేనేత సహకార సంఘములకు అవకాశము కల్పించవలెనని ఈ కమిటీ ప్రభుత్వము వారిని గట్టిగా కోరుచున్నది.

3. రిజర్వు బ్యాంకు ద్వారా తెలంగాణ సంఘాలకు ఋణములు లభించు వరకు సంఘములు పూర్వము అఖిలిండియా హేండ్లూం బోర్డు ద్వారా పొందిన ఋణముల యొక్క కిస్తులు, వసూలు చేయకుండా ఆపి, ఇట్టి కనీస సౌకర్యములు కలుగ జేయవలయునని ప్రభుత్వము వారిని ఈ కమిటీ కోరుచున్నది.

4. ప్రాథమిక చేనేత సహకార సంఘములు నడుపుచున్న రిటేలు షాపులలో యితర సంఘములుత్పత్తి చేయు వస్త్రములను విడుదల చేయుటకు అవకాశము కల్పించ వలసినదిగా ప్రభుత్వము వారిని ఈ కమిటీ కోరుచున్నది.

శ్రీ గాయత్రియజ్ఞం

హైదరాబాద్, సెప్టెంబర్ 10

శ్రీ స్వామి ప్రణవానందగుర మార్గదర్శకత్వాన శ్రీ గాయత్రీ యజ్ఞం హిమాయత్ నగర్ లో: ఉత్తమ నివాస్ లో సెప్టెంబరు 14 వ తేదీన జరుగుతుంది. ఉదయం 8-30 కు శాస్త్రోక్త విధులతో యజ్ఞం ప్రారంభమౌతుంది. సాయంత్రం 3-4 30 గంటల మధ్య పూర్ణాహుతి జరుగుతుంది

బడుగు దేశాల ఆర్థికాభివృద్ధి

తగినంత కృషి జరగటం లేదని వార్షిక నివేదికలో హేమర్‌షెల్డ్ విమర్శ

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబర్ 11

క్లిష్టమైన నిరాయుధీకరణ సమస్య యొక్క రాజకీయేతర అంశాలను నిపుణుల సంఘం పరిశీలనకు వదిలివేయాలన్న విషయం "పరిశీలించ దగినదని" ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ డాగ్ హేమర్‌షెల్డ్ ఈ రోజు రాత్రి సూచించారు.

గత జనరల్ అసెంబ్లీ సమావేశంలో బ్రిటిష్ విదేశాంగ కార్యదర్శి శ్రీ సెల్విన్ లాయిడ్ ఇలాటి అభిప్రాయాన్నే ప్రకటించారు.

అసెంబ్లీకి తాను సమర్పించే వార్షిక నివేదిక ఉపోద్ఘాతంలో శ్రీ హేమర్‌షెల్డ్ ఇటీవల జెనీవాలో అణ్యస్త్ర పరీక్షల నిషేధాన్ని గురించి సాంకేతిక నిపుణులు జరిపిన సమావేశం తొలి ఫలితాలు ప్రోత్సాహకరంగా ఉన్నాయని అన్నారు.

నిరాయుధీకరణ సమస్యలోని కొన్ని రాజకీయేతర శాస్త్రీయ అంశాలనుపరిగ్రహించిన రాజకీయాంశాల నుంచి వేరు చేసినందువల్ల అభిప్రాయ భేదాలు చాలావరకు తగ్గిపోయినవి అని శ్రీ డాగ్ హేమర్‌షెల్డ్ అన్నారు.

"నిరాయుధీకరణ సమస్యపై పరిశీలనకు జెనీవా ఒప్పందం అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించవచ్చు అలాగే రాజకీయ అంశాలను, రాజకీయేతర అంశాలను వేరుచేయటం ద్వారా విభేదాలు చాలా వరకు తొలగిపోగలవని కూడా ఈ సమావేశం తేల్చివేసినది."

అణ్యస్త్ర పరీక్షల విరమణ విషయంలో రష్యా, అమెరికా, బ్రిటన్‌లు తీసుకున్న నిర్ణయాలను శ్రీ డాగ్ ప్రశంసించారు.

అంతరిక్ష యాత్రి, లగురించి విస్తారమైన రోదసీ మండలము, అందులోని సూర్య, చంద్రాది గ్రహాలు ఏ ప్రభుత్వం యొక్క ఆస్తిగాను పరిగణించబడ కూడదనే విషయంలో అన్ని రాజ్యాల మధ్య ఒప్పందం కుదరటం సాధ్యం కావచ్చునని ఆయన ఆశాభావాన్ని ప్రకటించారు.

ఆర్థిక సుస్థిరత, అభివృద్ధి అనే ప్రకరణంలో శ్రీ హేమర్‌షెల్డ్ మనం ఈరోజున ఇంతకు పూర్వం ఎన్నడూ కనీ వినీ ఎరుగనంతటి భౌతిక అభివృద్ధిని సాధించిన యుగంలో ఉంటున్న స్పుటికీ, ప్రపంచంలోని అనేక ప్రాంతాలలో మానవులు ఇంకా ఇప్పటికీ భరింపరాని పేదరికాన్ని అనుభవిస్తున్నారని ఆయన వ్రాశారు.

బడుగురాజ్యాల అభివృద్ధికి త్వరిత గతిని చర్యలు తీసుకొనటం ఎంత అవసరమో ప్రపంచదేశాలు ఇంకా గుర్తించినట్టులేదని ఆయన వ్రాశారు.

ప్రతియేడు సైనిక ప్రయోజనాల కోసం ఖర్చుచేయబడుతున్నధనం ఆసియా, ఫ్రికా, లాటిన్ అమెరికాలలోని వెనుకబడిన దేశాల అభివృద్ధికోసం చేయబడుతున్న ఖర్చుకంటె చాలా అధికంగా ఉండటం శోచనీయమైన సంగతి అని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి పత్రికాగోష్ఠి

(1 వ పేజీ తరువాయి)

అన్నారు.

వచ్చేవారం తాను ఢిల్లీ వెళ్లినప్పుడు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఢేబర్‌తోను, ప్లానింగ్ మంత్రి శ్రీ నందాతోను భూసంస్కరణలపై చర్చించగలనని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని, భూసంస్కరణల విషయమై కాంగ్రెస్ వాదులు వెలిబుచ్చిన వివిధ అభిప్రాయాలను వారికి తెలియ జేస్తానని ముఖ్యమంత్రి అన్నారు.

భూవనతి గరిష్ఠ పరిమితి నిర్ణయానికి ప్రాతిపదికగా నిర్దేశించబడిన మొత్తాన్ని 8,600 రూపాయల నుంచి 5,400 రూపాయలకు హెచ్చించటాన్ని తెలంగాణా కాంగ్రెస్ వాదులు వ్యతిరేకిస్తున్నట్టు లేదని ముఖ్యమంత్రి అన్నారు. ఈ హెచ్చింపు వల్ల కొందరు, కౌలుదారు సంబంధాలపై ఎట్టి ప్రభావం పడుతుందోనని మాత్రమే వారు ఆందోళన చెందుతున్నారని ఆయన అన్నారు. భూవనతికి నిర్ణయించిన గరిష్ఠ పరిమితి హెచ్చింపును పురస్కరించుకొని, భూస్వామి కౌలుదార్ల నుంచి భూమిని గుంజుకొనటానికి ప్రయత్నించవచ్చునని వారు భయపడుతున్నారని శ్రీ సంజీవ రెడ్డి అన్నారు.

బిల్లులో పేర్కొనబడిన మినహాయింపులు, పశువులను మేపుకొనటానికి కొంత భూమిని ప్రత్యేకించటం-ఈ రెండు కూడా కాంగ్రెస్ వాదులలో ముఖ్యంగా తెలంగాణా కాంగ్రెస్ వాదులలో కొన్ని సందేహాలకు దారి తీసినవని ముఖ్యమంత్రి అన్నారు అయితే, తెలంగాణా చట్టంలో భూస్వాములకు ప్రయోజనకరమైన అట్టి మినహాయింపు లనేకం చేర్చబడిన విషయాన్ని గమనించాలని ఆయన అన్నారు అయితే, ఈ సమస్యలన్నిటినీ తృప్తికరంగా పరిష్కరించగలమని ఆయన అన్నారు. వాటిని పరిష్కరించటంలో కొంత ఆలస్యం జరగవచ్చునని ఆయన అన్నారు.

సహకార వ్యవసాయ విధానాన్ని ఖరీఎత్తున అమలుపరిచే ముందు పరిమితి స్థాయిలో దాని విషయమై ప్రయోగాలు జరపటం విశేషవంతం కాగలదని ముఖ్యమంత్రి అన్నారు అమలు ప్రయోగాలు జరిపి, ఫలితాలను పరిశీలించిన తర్వాతనే, ఈ విధానాన్ని దేశం అంతటా అమలు పరచాలని ప్రధాని నెహ్రూ కూడా అభిప్రాయ పడుతున్నారని శ్రీ సంజీవ రెడ్డి అన్నారు.

లోక్‌సభలో శ్రీ అయ్యంగార్ రూలింగ్

(1వ పేజీ తరువాయి)

మైన విషయానికి సంబంధించినదని తోచినట్లయితే, తన నిర్ణయాన్ని మార్చుకొని విరామ తీర్మానాన్ని సభ ముందు పెట్టగలనని శ్రీ అయ్యంగార్ అన్నారు.

నిన్నటిదినం వివిధ ప్రతిపక్ష సభ్యులు తనను కలుసుకొన్నప్పుడు, విరామ తీర్మానాలకు సంబంధించి తాను అనుసరించ దలచిన కొత్త పద్ధతిని గురించి వారికి తెలియజేసానని శ్రీ అయ్యంగార్ అన్నారు. ఇక ముందు ఈ పద్ధతే అనుసరింప బడుతుందని ఆయన స్పష్టం చేసారు.

Printed and Published by Srimati Seeta Yudhvir at VIR MILAP PRESS Mukr aam Jahi Road, Hyderabad, Editor K. S. Subrahmanyam

ఇండియా పట్ల అమెరికన్ల స్నేహ భావం

విలేఖరుల గోష్ఠిలో మొరార్జీ ప్రకటన

వాషింగ్‌టన్, సెప్టెంబర్ 10

అమెరికా సాధించిన అభివృద్ధి తనకు ముచ్చట గొల్పినదనీ, సర్వత్రా తనకు స్నేహభావం గోచరించినదనీ భారత ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడక్కడ అన్నారు

పదికోట్ల డాలర్ల ఋణ మివ్వగలమని అమెరికా ప్రకటించిన తరువాత వాషింగ్‌టన్ నుంచి న్యూయార్క్ వెళ్ళబోతూ, పత్రికావిలేఖరుల గోష్ఠిలో ఆయన ముచ్చటించారు ప్రపంచబ్యాంక్, అంతర్జాతీయ మానిటర్, నిధులను పెంచటం "సహాయకరంగా" ఉండగలదని శ్రీ దేశాయ్ అన్నారు, ప్రపంచబ్యాంక్ నిధులకు విరాళమిచ్చే దేశాలు మరింత ధనం చేగూర్చి నిధులను పెంచాలని లోగడ శ్రీ ఐసెన్‌హోవర్ ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదన, నవంబర్ అక్టోబర్ నెల న్యూఢిల్లీలో జరిగే ప్రపంచ బ్యాంక్ సమావేశం చర్చిస్తుంది

వైనా, ఇండియాల మధ్య పోటీ కలదని ఒక విలేఖరి చేసిన వ్యాఖ్యను ఆయన ఖండించారు

ఆర్థికాభివృద్ధిలో ఉభయ దేశాలు పోటీ పడుతున్న విషయాన్ని ఆయన ఖండించలేదు. ఇండియా పోటీలో వెనుక పడదనికూడా ఆయనఅన్నారు స్వేచ్ఛ పాతిపదికగా ఏర్పడినతన్త్రవ్యవస్థలో అరంభంలో అభివృద్ధి అంతగా సాగక పోవచ్చు. అయితే అభివృద్ధికి పునాదులు పడిన తరువాత, ఇతర వ్యవస్థలలో కన్న ప్రజాస్వామ్య వ్యవస్థలో మరింత చురుకుగా సాగుతుంది. ఇక్కడ చర్చలఫలితంగా రెండవ పంచవర్ష ప్రణాళికలో మార్పులు చేయబడవని ఆయన వెల్లడించారు, రెండవ ప్రణాళికలో ఏవైనా నవరణలు చేయవలసి ఉంటే అవి ఇదివరకే చేయబడినవని కూడా ఆయన అన్నారు. ఆసియా ఆర్థికాభివృద్ధికి సంబంధించి ప్రాంతీయ వైఖరిని గూర్చి ప్రశ్నించగా అట్టి వైఖరి ఫలితంగా "కూటమి" ఏర్పడగలదనీ, అది అవాంఛనీయమనీ శ్రీ దేశాయ్ అన్నారు, దేశంలో హెచ్చుతున్న ధరలు కలవరపెట్టజాలవన్న ఒక విలేఖరి వ్యాఖ్యతో ఆయన ఏకీభవించారు.

భారత దేశానికి రష్యా ఆర్థిక సహాయాన్ని గూర్చి ప్రశ్నించగా "మే మెరుకు దానిని అంగీకరించ రాదని" ఆయన ఎదురు ప్రశ్న వేశారు. ఇండియా అంతరంగిక వ్యవహారాలలో రష్యా జోక్యం చేసుకోనటం లేదని ఆయన మరో ప్రశ్నకు సమాధానమిచ్చారు. మా అంతరంగిక వ్యవహారాలలో రష్యా జోక్యం చేసుకోనంత వరకు ఆర్థిక సహాయాన్ని ఆమోదిస్తామని కూడా ఆయన అన్నారు

వరద బాధితులకు సహాయం

భారత సేవాశ్రమ సంఘం విజ్ఞప్తి

హైదరాబాదు, సెప్టెంబరు 10

వరద బాధితుల సహాయార్థం భారత సేవాశ్రమ సంఘం ప్రారంభించిన కార్యక్రమాలకు ఉదారంగా సర్వత్ర సహాయం చేయాలని సంఘస్థితులు శ్రీ స్వామి సత్యానంద విజ్ఞప్తి చేస్తున్నారు.

వారి విజ్ఞప్తి ఇలా ఉన్నది: "కదమ్, గోదావరి నదుల పరదల మూలకంగా తూర్పు గోదావరి జిల్లా, వరంగల్, కరీంనగర్, అదిలాబాద్ జిల్లాలలో సందలాది గ్రామాలు నష్టపడినవి సంగతి మీకు తెలిసే ఉన్నది. వందలకొలదీ పురుషులు, స్త్రీలు, పిల్లలు నిరాశ్రయులు, నిరాధారులు అయారు. వారి ఆహార పదార్థాలు, బట్టలు గొంతుకు, పాత్రలు, వైద్య సహాయము అవసరము. వారి అల్లరు మరమ్మతు చేయడము ప్రొత్త ఇళ్ళు కట్టడము అవసరము. సంఘం వారు ప్రారంభం నుంచి సహాయ కార్యక్రమాలు ప్రారంభించి సాగిస్తున్నారు. సహాయం అవసరమైనవారికి ఆహారపదార్థాలు, బట్టలు దుప్పట్లు మొదలైన వానిని పంచుతున్నారు. ఖమ్మం జిల్లా బూరుగంపాడులో ఒక సేవా కేంద్రము, తూర్పు గోదావరి జిల్లా భద్రాచలంలో మరొక కేంద్రమూ స్థాపించ బడినవి ఈ సహాయ కార్యక్రమానికి పోలెడు ద్రవ్యం అవసరం కనుక సంఘంవారి సహాయ నిధికి ఉదారంగా విరాళాలు సంపాలని ప్రార్థిస్తున్నాము విరాళాలన్నీ కృతజ్ఞతతో స్వీకరించ బడతవి."

ఈ సంఘానికిచ్చే విరాళాలన్నీ భారత రాబడి పన్ను చట్టం 15 బి సెక్షనుక్రింద రాబడి పన్నుమండి మినహాయించ బడతవని రాబడిపన్ను అధికారి శ్రీ ఎన్. కె. మైత్రా సర్టిఫై చేశారు,

దిగ్విజయమైన 4వ సంయుక్త వారం!

అద్భుతమైన చిత్రంగా ప్రేక్షకుల ప్రశంసల నందుకుంటున్నది "ఎక్-హి-రాస్తా", "సయా దారి" చిత్రాల నిర్మాత సమర్పించు మరొక అసమాన గా....

బి. ఆర్. ఫిలిమ్స్ వారి

సాధనా

నటీనటులు: వైజయంతీమాల * సునీల్‌దత్ * శీలాచిట్నీస్ మన్‌మోహన్‌కృష్ణ * రాధాకృష్ణ

నిర్మాత, దర్శకుడు బి. ఆర్. చోప్రా — సంగీతం ఎన్. దత్తా

రచన ముఖ్ రామ్‌శర్మ — పాటలు సాహిర్

దీపక్ మహల్ హైదరాబాద్ — అజంతా సికిందరాబాద్

అటల సమయాలు: 3-30, 6-30, 9-30

"సాధనా" చిత్రం కథను సిలోన్ రేడియోలో ప్రతి బుధవారం రాత్రి 9-00 గంటలకు, ప్రతి ఆదివారం ఉదయం 9.45 గంటలకు వినండి

ఫ్రీ పాసులు ఎలతమాత్రం చెల్లనేరవు.

(Cima) — ఆల్ ఇండియా ఫిలిం కార్పొరేషన్ రిలీజ్ —

ప్రతి ఆటకు క్రిక్కిరిసిన జనంతో థియేటర్లు నిండిపోతున్నాయి.....

చూసిన వారంతా ఇంకటి వినోదాత్మకమైన చిత్రం లేదంటున్నారు

పుష్ప పిక్చర్స్ వారి

ఘర్ సంసార్

తారాగణం: నర్గిస్, బలరాజ్ సాహ్నీ, రాజేంద్రకుమార్, కుమ్‌కుమ్, మమ్మీ, బేబీ దేరిక, జానీసాగర్

దర్శకత్వం: వి. ఎన్. వ్యాస్ — సంగీతం: రవి

అశోక్ హైదరాబాద్ — మనోహర్ సికిందరాబాద్

అటల సమయాలు: 3-30, 6-30, 9-30

(Trupix(— విజయ రిలీజ్ —

జయప్రదమైన 8వ సంయుక్త వారం!

అశేష ప్రజాదరణ పొందుచున్న చిత్రం

శ్రీ ప్రొడక్షన్స్ వారి

మంచిమనసుకు మంచిరోజులు

ఎన్. టి. రామారావు, రేలంగి, రమణమూర్తి, రాజసులోచన, గిరిజ నటించినది

అటల సమయాలు: 3-30, 6-30, 9-30

సాగర్ హైదరాబాద్ — రాజేశ్వర్ సికిందరాబాద్ — మార్కండేయ వరంగల్ — రమేష్ నిజామాబాద్

— రాజశ్రీ రిలీజ్ —

(Cima)

విజయవంతమైన 10వ సంయుక్త వారం!

ఈ చిత్రాన్ని మీరు చూశారా? చూడనివారిని వెంటనే చూడమనండి ... ఏ విషయంలో చూచినా ఈ చిత్రం సాటిలేనిది...పోటీ లేనిది...

బాంబే ఫిలిమ్స్ వారి సంగీత చిత్రం

యహూదీ

నటీనటులు: సోహరాబ్ మోడి, దిలీప్‌కుమార్, మీనాకుమారి, నిగార్ సుల్తానా, అన్వర్, నజీర్ హుసేన్, మురాద్, మీనూముంతాజ్, హెలెన్, కుక్కూ, కమలాలక్ష్మణ్

నిర్మాత సాక్ బి. వాచ — దర్శకత్వం బిమల్ రాయ్ — సంగీతం శంకర్ జైకిషన్

రాయల్ హైదరాబాద్ — చిత్ర సికిందరాబాద్

అటలసమయాలు: 3-30, 6-30, 9-30

— శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్ —